ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 33

ఫిలిప్స్
రేడియోలు, బల్బులు,
ట్యూబ్‌లైట్లు, యాంప్లిఫయర్లకు
మోడరన్ ఆటో స్టోర్స్,
గవర్నరుపేట, విజయవాడ-2.
(పోస్టాఫీస్ రోడ్ - గుడివాడ ;
(H.O.) కాన్వెంటు వీధి - విజయవాడ-1)

సోమవారం 4-5-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

భారతపాకిస్తాన్లమధ్యసామరస్యం పేరుతో కాశ్మీర్ కుప్రత్యేక ప్రతిపత్తి: అబ్దుల్లాయత్నం

'విలీనం'వల్ల శాంతి లభించలేదని అది అసలు స్వల్పాంశమని త్రోసివేత

న్యూఢిల్లీ, మే 3 :

భారత్‌లో కాశ్మీర్ విలీనసమస్య చాలా 'స్వల్పమైన అంశ'మనీ, భారత్ ఉపఖండంలో శాంతి సఖ్యతలకు హామీ ఇవ్వగల ఏమార్గమయినా కాశ్మీరీలకు అంగీకారయోగ్యమేనని షేక్ అబ్దుల్లా అన్నారు.

దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాతో సుదీర్ఘ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, కేంద్ర నాయకులతో తాము 'విలీన' సమస్యనుగురించి చర్చించటం లేదనీ, ఈఉపఖండంలో సమరసవాతావరణం సృష్టించేందుకే తాము కృషిచేస్తున్నారనీ తమ కంఠంలో ఊపిరివున్నంతవరకూ ఆ కృషి సాగిస్తారనీ కూడా అబ్దుల్లా అన్నారు.

సంవిధానం గురించి మీ అభిప్రాయం ఏమిటి అని ఒక విలేఖరి ప్రశ్నించగా అబ్దుల్లా ఇట్లా అన్నారు: మీలో కొంతమంది ఆ మాటను వదిలిపెట్టలేకుండా వున్నారల్లేవుంది. అది చాలా స్వల్పమైన అంశం. షీ ఆలోచన ఒక గాడిలో పడిపోయింది. నా లక్ష్యం ఇంకా చాలా విస్తృతమైనది. భారత్ పాకిస్తాన్లమధ్య సమరస సంబంధాలను వెలకొల్పే ఏ మార్గమైనా కాశ్మీరీలు అంగీకరించుతారు. అందుకు ఎన్నిటినయినా వదులుకొనటానికి సిద్ధపడతారు. మా వంతు మాకు కావాలని వారు పట్టుపట్టరు. భారత్‌గానీ, పాకిస్తాన్‌గానీ అధోగతి పాలైతే కాశ్మీర్ స్థితి తంగా, భద్రంగా వుండజాలదు. నా ఉద్దేశంలో భారత్ పాకిస్తాన్ల రక్షణకూడా అవి భాజ్యమైనట్టిది. ఈ రెండు దేశాలమధ్య సరవలకు కాశ్మీర్ ప్రధాన కారణంగావుంది.

కేంద్ర ప్రభుత్వ నాయకులతో మీ చర్చలవల్ల మరి ఇందుకు (భారత్-పాకిస్తాన్లమధ్య సామరస్యం వెలకొల్పేందుకు మార్గంఏమైనా) కనిపించిందా అని ఒక విలేఖరి అడిగారు.

షేక్‌అబ్దుల్లా ఇట్లా జవాబుచెప్పారు: మార్గంఅనేది ఎవరిచేతల్లోనో ఉండదు. గారడీ వాడు రూపాయలు సృష్టించినట్లు దాని నెవరూ సృష్టించలేరు. అందుకై కృషి జరగాలి.

ఉభయదేశాలలో అల్పసంఖ్యాకులకు భద్రత, రక్షణ కల్పించే కృషి జీవితకాలంలోతా విని యోగించి చేయదగినట్టిది. ఢిల్లీలో సంభాషణలలో నా పని పూర్తికాదు. అందుకొరకై నేను కృషిచేస్తూనే వుంటాను, తుదకు విజయం సాధించగలదనే నా ఆశ.

భద్రతామండలిలో భారత ప్రతినిధి చాగ్లా ఉభయదేశాలమధ్య సఖ్యతకు తోడ్పడే వైఖరి వహించాలని నా అభిలాష. పాకిస్తాన్‌కూడా అదే వైఖరి వహించాలని, వారి హైకమీషనరు మొన్న నన్ను కలుసుకొన్నప్పుడు సహాయిస్తానని పాకిస్తాన్‌కు చెప్పలేదిందా నమ్మ అప్పగించారు. 'సరియైన అవకాశం'కోసం ఎదురు చూస్తున్నారు.

సంవిధాన సంగతిని మళ్లీ ప్రస్తావిస్తూ అబ్దుల్లా ఇట్లా అన్నారు: ఇంతాచేసి సంవిధానం అనేది ఒక ఆశయానికి సాధ్యం మాత్రమే. అది ఒక ఆశయంకాదు. కనుక అంతిమ ఆశయాన్ని దృష్టిలో వుంచుకొని పనిచేయాలి, ఓర్పు విడనాడరాదు.

ఒకా నొకప్పుడు సంవిధానాన్ని మీరే సమర్థించారు. కదా అని ఒక విలేఖరి అడిగారు.

'అవును కాని అందువల్ల ఉప ఖండానికి శాంతి చేకూరటంలేదు. శాంతిని చేగూర్చ లేనప్పుడు దానికి విలువ ఏమిటి? అని అబ్దుల్లా ఎదురు ప్రశ్నవేశారు.

హైదరాబాద్, మే 3: కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇవాళ ఉదయం విమానములో ఢిల్లీనుండి హైదరాబాద్‌వచ్చారు.



మస్కోబాలాభవోల్ నాయకత్వాన మనదేశం వచ్చిన సోవియట్ మతనాయకుల ప్రతినిధివర్గం రెండువారాలపాటు మనదేశంలో పర్యటించి మాస్కో వెళ్ళబోయేముందు (ఏప్రిల్ 27 న) కేంద్ర విద్యామంత్రి చాగ్లాను కలుసుకున్నారు. కుడివైపు చివరమన్నవారు ప్రతినిధివర్గం వాయకుడు.

రైలుపట్టాలు తొలగి 21 మంది మృతి

128 మందికి గాయాలు; ఇండోనీషియాలో

జకర్తా, మే 2 : గురువారంనాటి రాత్రి కొండుంగ్‌నుండి బయల్దేరిన ఒకరైలు జావాకు వైఋతిదిక్కునఉన్న ట్రోవాక్ గ్రామం సమీపంలో పల్లంగావున్న ఒక మలుపువద్ద పట్టాలు తొలగిన ఫలితంగా 21 మంది మరణించారని, మరో 128 మంది గాయపడ్డారని నేడు 'ఆంటారా' వార్తాసంస్థ ప్రకటించింది.

రైలుపట్టాలు తొలగినవెంటనే అనేక పెట్టెలు ఒకలోయలోనికి జారిపడ్డాయని. ఒక ప్రయాణికుల వాన్‌తోసహా మరో అయిదు పెట్టెలు పట్టాలనుండి జారి మరో 2½ కిలోమీటర్ల దూరంవరకు వెళ్లి అక్కడ పడిపోయాయని వార్తాసంస్థ వ్రాసింది.

గాయపడినవారినందరినీ ట్రోవాక్‌కు పెక్కు కి.మీ. దూరంలోవున్న టూనిక్‌మలయాకు తీసుకుని వెళ్ళారు.

సమీపాన అయిదేళ్ళక్రితం ఈ సమీపంలో జరిగిన రైలుప్రమాదంలో సుమారు నూరు గురు మరణించారు.

బొకారోకు రష్యా సహాయంలో అర్ధం

ఢిల్లీవర్గాల అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 3 :

బొకారో కర్మాగారం నిర్మాణానికి సహాయం విషయంలో రష్యా అనుకూల్యాన్ని ప్రకటించడం, ఆ వార్త భద్రతామండలి సమావేశం జరుగనున్న సమయంలో రావడం-ఇది ఇక్కడి అన్నివర్గాలకు సంతోషాన్ని చేకూర్చింది. భారత దేశం ఎదుర్కొనే ఎటువంటి కష్టంలోనైనా సరే—అది రాజకీయమైనది కానీయండి, లేక ఆర్థికమైనది కానీయండి-రష్యా సహాయ సహకారాలు పుండిగలవనడానికి, ఆకస్మాత్తుగా నుంచి గట్టెక్కడానికి రష్యా సహాయంచేస్తుందనడానికి ఇప్పుడు సహాయం చేస్తానడం ఒక ప్రతిపత్తిగా భావించబడుతున్నది.

లోకసభలో నిన్న శ్రీ సుబ్రహ్మణ్యం ఈ ప్రకటనచేసినప్పుడు సభలో ఒక్క స్వతంత్రపార్టీవారు మినహా తక్కిన అన్నివర్గాలవారు సంతోషాన్ని అభివ్యక్తంచేశారు.

ఇప్పుడు రష్యా చేస్తానంటున్న ఈ సహాయంతో ఉక్కు ఉత్పత్తి విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి భారతదేశం చేస్తున్న కృషి ఒకస్థితికి వచ్చినట్లవుతున్నది. ఈ కృషితో క్లేశానికి చిరకుకు కావలసిన ఒక దీర్ఘమైన అధ్యాయం ముగింపుకువచ్చింది.

అంతా అనుకూలంగా జరిగివున్నట్లయితే మూడవప్రణాళిక కాలంలోనే బొకారో కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభంకావలసి వుంది. 1958—59 లో అమెరికా ఈ కర్మాగారం నిర్మాణం విషయంలో ఆసక్తిని ప్రదర్శించింది. ఇప్పుడు ప్రపంచబ్యాంకు గవర్నర్‌గావున్న శ్రీ బారి ఉద్యు, భారత దేశం ఉక్కు ఉత్పత్తి కార్యక్రమంలో అమెరికా పాల్గొనడం బాగుటుందన్న అభిప్రాయాన్ని ముందు ప్రచారంలోకి తెచ్చారు. ఆతరువాత అందుకు అమెరికా చేయగల సహాయాన్నిగూర్చి రాబోయే దీర్ఘసంవత్సరాలు చర్చలు, తర్జుమా, నటకాలు నడిచాయి. ఆ నాల్గు సంవత్సరాల తర్వాత అమెరికా ప్రజాప్రతినిధుల సభ బొకారోకు అమెరికాసహాయానికి సంకెళ్లు వేసింది.

ఇందుకు కారణాలు పూర్తిగా రాజకీయమైననే చెప్పవలసివుంటుంది. భారతదేశంలో ప్రభుత్వరంగం అభివృద్ధిని ప్రోత్సహించడం అమెరికా పెట్టుబడిదారులకు ఇష్టంలేకపోయింది. బొకారో కర్మాగారం "స్వేచ్ఛా వ్యాపార" వ్యవహారానికి అనుకూలంగా నిర్మింపబడవచ్చు. నానుకున్నంతవరకూ వారు ఇందులో ఉత్సాహం ప్రదర్శించారు. అయితే భారతదేశంలో ఉక్కుపరిశ్రమకు ప్రభుత్వరంగం లేదేగాని, ఇతర రంగంలో సావకాశం లేనిపరిస్థితి పరిశ్రమకు విధాన తీర్మానంవల్ల ఏర్పడుతున్నది. ఈ విధానం మారేందుకులేదని భారతప్రభుత్వం పట్టుబట్టింది. దానితో అమెరికాలో ఉత్సాహం తగ్గింది.

కేరళలో చాకోవర్గం స్వతంత్ర పార్టీతో చేరే అవకాశం

త్రివేంద్రం, మే 3. కేరళ మాజీ ఆంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ చాకో ఆయన అనుయాయులు స్వతంత్రపార్టీలో చేరటానికి కొత్త ఉద్యమాన్ని ప్రారంభించినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ చాకో కాంగ్రెసును బహిరంగంగా వ్యతిరేకించటానికి ముందు కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలో ఒకవర్గం వారి నుద్దతును తెచ్చుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆయన న్యూఢిల్లీలోని స్వతంత్రపార్టీ కార్యాలయంలో సన్నిహితసంబంధాలు వుంచుకుంటున్నట్లు తెలుస్తున్నది. తాము కాంగ్రెసులోనే ఉండాలంటే శ్రీ శంకర్‌ను ముఖ్యమంత్రి పదవినుండి తప్పించాలని కోరుతూ శ్రీ చాకో అధిష్ఠాన వర్గానికి లేఖ వ్రాసినట్టు భావింపబడుతున్నది.

అధిష్ఠాన వర్గానికి శ్రీ చాకో చర్యలు తెలుసునని వెల్లడైంది. శ్రీ చాకో స్వగ్రామమైన మయూరులో జరిగిన సమావేశంలో చాకో అనుయాయులని భావింపబడుతున్న 23 మంది శాసనసభ్యులు హాజరైనారు. ఈ విషయం కూడా అధిష్ఠాన వర్గం దృష్టికి వచ్చింది.

కమ్యూనిస్టుపార్టీ తాలూకు కేరళ విభాగంలో ఏర్పడిన చీలికను చాకోవర్గం పూర్తిగా వినియోగించుకుంటున్నది. కాంగ్రెసులో ఒక వర్గంవారు కమ్యూనిస్టుపార్టీలో ఒక ఒప్పందానికి రాగోరుతున్నారని, ఈ ధోరణిపట్ల తమకు కాంగ్రెసుతో అభిప్రాయభేదాలు వస్తున్నాయనే అభిప్రాయాన్ని ఉపన్యాసాల ద్వారా కల్పించటానికి శ్రీ చాకో ప్రయత్నిస్తున్నారు. అటువంటి ఒప్పందాన్ని రాబట్టటానికి చర్యలు తీసుకోబడుతున్న విషయమేదీ ఇప్పటి రాజకీయవర్గాలకు తెలియదు. అయితే కమ్యూనిస్టుపార్టీలోని వామపక్షీయులు మితవాదపక్షం వారిపై ఇదే విధమైన ఆరోపణ కావించారు.

శ్రీ చాకో అనుయాయులు ప్రజాస్వామ్య సామ్యవాదం తాలూకు భువనేశ్వర్ తీర్మానం నట్టి తమ వ్యతిరేకతను వెల్లడిచేసినట్టు తెలుస్తున్నది.

ఇంతకుముందు శ్రీ చాకో శాసనసభకు రాజీనామాచేయదలచినట్టు అధిష్ఠాన వర్గానికి ప్రాధాన్యత తెల్పబడింది. శ్రీ చాకో ఇప్పటికే కొట్టాయంజిల్లాలో కార్యాలయాలను ప్రారంభించటానికి స్వతంత్రపార్టీ నాయకులకు సాయంచేస్తున్నారు ఇంతవరకు ఆ ప్రాంతంలో తనకు ఎటువంటి పెద్దగా లేకపోయినప్పటికీ స్వతంత్రపార్టీ అక్కడో మూడు కొత్తకార్యాలయాలను తెరిచింది. (ఎ. పి. ఏ.)

రాజ్యాంగం 17-వ సవరణబిల్లు నియంత్రుత్వ విధానానికి దారి

తొందరపడతగదని ప్రభుత్వానికి రాష్ట్రస్వతంత్రపార్టీ హెచ్చరిక: ప్రతిఘటనకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు ఉద్బోధ

(స్వకీయ విలేఖరి) విజయవాడ, మే 2 :

"రాజ్యాంగం 17 వ సవరణబిల్లును శాసనం చేయటానికి ప్రభుత్వం తొందరపాటు, నియంత్రుత్వ విధానాన్ని అనుసరించరాదు. ప్రభుత్వం అలాంటి విధానాన్ని అనుసరిస్తే, ఈ శాసనాన్ని ప్రతిఘటించేందుకు ఏలాటి త్యాగాలైనా చేసేందుకు ప్రజలు సిద్ధంగావుండాలి"అని హెచ్చరిస్తూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గము తీర్మానించింది.

రాష్ట్ర స్వతంత్రపార్టీ ద్వితీయ మహాసభ విషయ నిర్ణయసంఘంకూడా ఆమోదించిన తీర్మానంలో ఇంకా యిలా పేర్కొన బడినది: "రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును రాజ్యాంగంలో పొమీ యిన్నబడిన ప్రాథమిక హక్కులను తుడిచిపెట్టేందుకు చేస్తున్న, ప్రమాదకరమైనట్టి ప్రయత్నంగా స్వతంత్రపార్టీ భావిస్తున్నది. ఈ సవరణబిల్లు చట్టమయిందంటే చిన్నరైతు తనభూమిపై తనకున్న హక్కులను సహకార వ్యవసాయ క్షేత్రానికి వదలుకోవలసి వుంటుంది. లేదా నామమాత్రపు పరిహారపు చెల్లింపుతో శాసనమద్వారా భూమినుండి తొలగించబడుతాడు. తన తొలగింపును న్యాయస్థానంలో సవాల్ చేయజాలడు. అమానుషమైన ఈ రెండు ప్రత్యామ్నాయ మార్గాలు తప్పితే చిన్నరైతుకు గత్యంతర ముండదు. 'ఎస్టేటు' నిర్వచనాన్ని రైతుకుండే అన్నిరకాల భూములకు పూర్తిగా వర్తింపజేయడం ద్వారా "ఫ్రీహోల్డ్ రైట్ బిల్లు"-భారత జనాభాలో అధిక సంఖ్యాకులకు తమ ఆస్తులను కాజేయ చూస్తున్నదనే భయం కల్పిస్తున్నది.

ఇంతవరకు జమీందారులకు, యితర ఫ్యూడల్ భూస్వాములకు వర్తింపజేయబడిన 'పాక్కు తొలగింపు' మాత్రమును ఇప్పుడు రైత్వారీ భూములున్నవారికి, అన్ని రకాల భూస్వామ్యానికి వర్తింపజేసేందుకు ప్రయత్నం జరుగుతున్నది: "ఎస్టేటు" నిర్వచనాన్ని 1950 జనవరి 26 నుండి అమలులోకి తెచ్చే ప్రయత్నం, ఈ రాజ్యాంగం 17 వ సవరణబిల్లును-రాజ్యాంగంపైన, ప్రజలపైన జరిగే వచ్చిమోసంగా చేస్తున్నది. ఇటీవల సుప్రీంకోర్టు యిచ్చి తీర్పును నమ్ముచేసేందుకుగాను రాజ్యాంగానికి ఈ సవరణను తీసుకరాదము-జంకు గొంకులేకుండా వ్యాయాన్ని అగౌరవపరచడమే అవుతున్నది; జ్యుడీషియరీకి రాజ్యాంగంద్వారా యివ్వబడిన స్వాతంత్ర్యాన్ని అగౌరవ పరచడమే అవుతున్నది. సమిష్ఠి సహకార వ్యవసాయానికి ఇచ్చిన తంగికారాన్ని పొందాలన్న 'నాగపూర్ తీర్మానము' నిజమే నందున "బలవంతపు పద్ధతుల" నవలంభించే దుకు అధికారములోనివారు నిర్ణయించారు.

కేరళ వ్యవసాయసంబంధాలచట్టము రాజ్యాంగవిరుద్ధమని తీర్పునిస్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాతకూడా,ఈరాజ్యాంగ సవరణను కాంగ్రెసుపార్టీ 1962 జనరల్ ఎన్నికలలో తన 'ప్రణాళిక'లో చేర్చలేదు. గనుక ఇలాంటిమార్పును తీసుకవచ్చేందుకు ప్రస్తుత ప్రభుత్వమునకు వోటర్లు ఎలాంటి అధికారమును యివ్వలేదు. 1951 జూన్ 1 వ లేదిన రాజ్యాంగం మొదటి సవరణ బిల్లుపై పార్లమెంటులో చర్చ జరిగిన సందర్భంలో అప్పటి కాంగ్రెసు ప్రభుత్వపు న్యాయశాఖామంత్రి డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రజలకు, పార్లమెంటుకు యిచ్చివున్న హామీని ఈ రాజ్యాంగం 17 వ సవరణబిల్లు ఉల్లంఘిస్తున్నది. రైత్వారీ భూములను సాగుచేసే వారిని ఆ భూములనుండి తొలగించేందుకు 31 (ఎ) అధికరణములోని నిబంధన వినియోగించబడిందని, ఎప్పుడైనా అలాంటి చర్య ఆమోదార్హం రాష్ట్రపతి పరిశీలకొస్తే, ప్రభుత్వ మంగీకరించిన 'ఖరారు' కు రాష్ట్రపతి కట్టుబడివుంటారని డా. అంబేద్కర్ హామీ యిచ్చివున్నారు.

ఈ రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఆమోదింపజేయాలని ప్రభుత్వము చూస్తే, ఈ బిల్లుకు రాష్ట్రపతి తమ ఆమోదాన్ని యివ్వరని స్వతంత్రపార్టీ విశ్వసిస్తున్నది.

ఈ బిల్లు ఉద్దేశ్యాలను ప్రజలకు తెలియజేసేందుకు పార్టీ సభ్యులు దేశమంతటా తీవ్రప్రచారము చేయాలి.

రాజ్యాంగం 17 వ సవరణబిల్లు పార్లమెంటులో వీగిపోయేందుకు ఈ మహాసభ హర్షిస్తున్నది. కాని, పార్లమెంటరీ పద్ధతులను, సాంప్రదాయాలను ఉల్లంఘిస్తూ, ఈ సమావేశంలోనే ఈ బిల్లును చట్టంచేయడానికి కాంగ్రెసుప్రభుత్వము ప్రదర్శిస్తున్న వైఖరి చాలా విచారకరము."

బిల్లు పునఃప్రతిపాదన: లచ్చన్న హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ మహాసభ సందర్భంగా నేటి ఉదయం కళాక్షేత్రం హాలులో సర్వసభ్య సమావేశం జరిగినది.

ఈ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, రాజ్యాంగం 17 వ సవరణబిల్లును పునః ప్రతిపాదన విషయాన్ని పరిశీలించుటకు ఈనెల 27 వ పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరుపబడుట నిజమయితే, ప్రభుత్వము తీవ్ర పరిస్థితి నెదుర్కోవలసి వుంటుందని శ్రీగొట్టిపాటి లచ్చన్న హెచ్చరించారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ లచ్చన్న తమ ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు: "రాజ్యాంగం 17 వ సవరణ బిల్లు పునఃప్రతిపాదన విషయాన్ని పరిశీలించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశము ఈనెల 27 వ ఏర్పాటు చేయబడుతుందని కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాచేసిన ప్రకటన చాలా ఆశ్చర్యాన్ని కల్గించింది. మామూలుగ విచారించబడిన బిల్లు 6 నెలలోగా పార్లమెంటు ముందుకు రాదు. కాని ఈ ప్రత్యేక సమావేశానికి సభ్యత ఎలా అనుమతించారో తెలియడంలేదు."

"భారత్‌పై చైనా దురాక్రమణ జరిపినప్పుడు ప్రజలంతా ఏకమై నిలవారు. కాని పెల్లుబడిన ఈ ప్రజాశక్తిని ప్రభుత్వము సమీకరించనందుకు పోయింది. దురాక్రమణదారును తృప్తిపరచే విధానాన్ని అనుసరించడం వల్ల, ప్రభుత్వదేశాంగ విధానంవల్ల మనకు మిత్రులంటూ లేకుండా పోయారు. ప్రజలు పట్టుదలకు విఘాతం కల్గింది.

ప్రభుత్వము క్రమంగా కంట్రోల్ల చర్యలను పెంచుతున్నది. ఇందుకు ప్రజలలో కల్గిన అసంతృప్తి ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో వెల్లడయినది.

న్యాయశాఖామంత్రి డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రజలకు, పార్లమెంటుకు యిచ్చివున్న హామీని ఈ రాజ్యాంగం 17 వ సవరణబిల్లు ఉల్లంఘిస్తున్నది. రైత్వారీ భూములను సాగుచేసే వారిని ఆ భూములనుండి తొలగించేందుకు 31 (ఎ) అధికరణములోని నిబంధన వినియోగించబడిందని, ఎప్పుడైనా అలాంటి చర్య ఆమోదార్హం రాష్ట్రపతి పరిశీలకొస్తే, ప్రభుత్వ మంగీకరించిన 'ఖరారు' కు రాష్ట్రపతి కట్టుబడివుంటారని డా. అంబేద్కర్ హామీ యిచ్చివున్నారు.

ఈ రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఆమోదింపజేయాలని ప్రభుత్వము చూస్తే, ఈ బిల్లుకు రాష్ట్రపతి తమ ఆమోదాన్ని యివ్వరని స్వతంత్రపార్టీ విశ్వసిస్తున్నది.

ఈ బిల్లు ఉద్దేశ్యాలను ప్రజలకు తెలియజేసేందుకు పార్టీ సభ్యులు దేశమంతటా తీవ్రప్రచారము చేయాలి.

రాజ్యాంగం 17 వ సవరణబిల్లు పార్లమెంటులో వీగిపోయేందుకు ఈ మహాసభ హర్షిస్తున్నది. కాని, పార్లమెంటరీ పద్ధతులను, సాంప్రదాయాలను ఉల్లంఘిస్తూ, ఈ సమావేశంలోనే ఈ బిల్లును చట్టంచేయడానికి కాంగ్రెసుప్రభుత్వము ప్రదర్శిస్తున్న వైఖరి చాలా విచారకరము."

భారత్‌కు అధిక ఆయుధ సహాయం తేగల పరిణామాలు

అమెరికనుల సందేహాలు: భారత ప్రతినిధివర్గం ఎదుర్కొంటున్న సమస్యల వివరణ

న్యూఢిల్లీ, మే 3 : ఈనెలలో అమెరికావెళ్ళనున్న భారత ఉన్నతాధికారబృందం కొన్ని చిక్కుసమస్యలను ఎదుర్కొనవలసి ఉంటుందని తెలుస్తున్నది. సైనిక సహాయం విషయంలో ఆ సమస్యలను ముందు పరిష్కరించవలెనని, అసలుసమస్యకు వాటికి సంబంధంలేదని అమెరికన్‌లు భావిస్తున్నారు.

భారత రక్షణమంత్రి అమెరికా అధికారులతో చర్చలు జరిపేసమయంలో అమెరికా రాయబారి శ్రీ ఛెస్టర్ బౌల్స్ వాషింగ్టన్‌లోవేవుండి సందేహాలు తీర్చగల రనుకొంటున్నారు.

ఆయుధోత్పత్తి, అమెరికా సహాయంలో అధికభాగం వినియోగించుకొనగలశక్తి, దీర్ఘకాలిక సైనికసహాయం ప్రమాణం మొదలైన విషయాలు చిక్కు సమస్యలుగా యెంచుతున్నారు.

పెయింట్‌లూయిస్ (మందుగుండు సామగ్రి ఉత్పత్తి) కర్మాగారం స్థాపనకు భారతప్రభుత్వం శీఘ్రనిర్ణయాలు తీసుకొనక పోవడాన్ని వాషింగ్టన్ నిశితంగా విమర్శిస్తున్నది.

పాకిస్తాన్ అభ్యంతరాలకు తలవొగ్గుతున్నట్లు కన్పిస్తున్న బ్రిటన్‌కంటె అమెరికాయే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని స్థాపనకు భారత్‌కు మరికొంత సామగ్రి సమకూర్చేందుకు ఎక్కువ సిద్ధంగా వున్నట్లు కన్పిస్తున్నది.

అమెరికా ఆయుధసహాయాన్ని నియోగించుకోనే శక్తి భారత్‌కు వున్నదా అనికూడా అమెరికనులు అడుగుతున్నారట.

ఆర్థిక సహాయంవల్ల దక్షిణ వియత్నామ్‌లోవలె భారత్‌లోకూడా దుష్పరిణామాలు సంభవించగలవా? అని అమెరికనులు సందేహిస్తున్నట్లు తెలుస్తున్నది.

చైనీయులను నిలిపివుంచేందుకై ఆదు పర్వత పోరాటదళాలను (డివిజన్‌లు) నిర్మించదలచిన భారత్‌పై అటువంటి నింద తగదని అంటున్నారు.

ఎఫ్-104 తరగతి విమానాల ఉత్పత్తి గురించి భారత ప్రతినిధివర్గం అమెరికా ఉన్నత అధికారులతో చర్చించగలరని తెలుస్తున్నది.

భారత రక్షణవ్యయం అధికమని, పంచవర్ష ప్రణాళికపై దాని ప్రభావంగురించి పునః పరిశీలన జరపాలని కొందరు అమెరికన్ ప్రవీణులు చెబుతున్నారు.

భారత వైమానికదళం విస్తృతం చెయ్యబడినందున వైమానిక దళాధిపతి త్యాకును ఎయిర్ మార్షల్ నుంచి ఎయిర్ చీఫ్ మార్షల్‌కు పెంచవలెనని లాబీలో అనుకొంటున్నారు, ఇప్పటి అధిపతి ఎయిర్‌మార్షల్ ఇంజినీర్ ఈ సంవత్సరాంతంలోగా పదవీ విరమణ చెయ్యనున్నారు.

ఆంధ్ర రాజధానికి శ్రీ తానుపిళ్లై ఆగమనం

ముఖ్యమంత్రి ప్రభృతుల ఘనస్వాగతం: సోమవారం గవర్నర్‌గా ప్రమాణస్వీకరణ

పదవివిరమిస్తున్న జనరల్ శ్రీ నగేశ్‌కు వీడ్కోలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, మే 3 :

ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్లై, ఆయన సతి నేటి ఉదయం ఢిల్లీనుండి విమానంలో ఇక్కడకు వచ్చినప్పుడు వారికి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం యివ్వబడింది.

జనరల్ శ్రీ నగేశ్ దంపతులు ఇక్కడ నుండి బెంగుళూరు వెళ్లారు. వారికి సాదర పూర్వకమైన వీడ్కోలు యివ్వబడింది.

నేడు ఉదయం శ్రీ తానుపిళ్ళై ఆంధ్రప్రదేశ్ గవర్నుగా ప్రమాణం తీసుకుంటారు. రాజభవన్‌లో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ఆయనచేత ప్రమాణస్వీకారం చేయిస్తారు.

కొత్త గవర్నరుదంపతుల విమానం ఉదయము 9 గం. 25 ని.లకు విమానాశ్రయాన్ని చేరుకున్నది. ముఖ్యమంత్రి దంపతులు వారిని ఆహ్వానించి పూలమాలలుచేశారు. శ్రీ తానుపిళ్లై, ఆయన సతి ముకుళితహస్తాలతో అభివాదాలను స్వీకరించారు. తర్వాత శ్రీ తానుపిళ్లై సైనికదళాలు ప్రదర్శించిన గౌరవవిన్యాసాన్ని తిలకించారు.

విమానాశ్రయంలో ప్రత్యేకంగా నిర్మించబడిన షామియానాలో ముఖ్యమంత్రి కొత్త గవర్నరుకు ప్రముఖ అధికారులు, ఆనధికారులను పరిచయంచేశారు. శ్రీ తానుపిళ్లై వారితో కరచాలనంచేశారు. విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును పరిచయంచేస్తున్నప్పుడు ఆయన తామిద్దరుపుట్టి ప్రజాసోషలిస్టుపార్టీలో ఉన్నప్పుడు తమకుకల పరిచయాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు.

విమానాశ్రయానికి వోజరైనవారిలో శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ బి.వి.సుబ్బారెడ్డి, మంత్రులందరూ, హైకోర్టు న్యాయమూర్తులు, మేయర్, శ్రీ బవర్సీలాల్‌గుప్తా, శ్రీ ఎం. సి. పాయ్, శ్రీ కె. ఎస్. అనంతరామన్, హైదరాబాదు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం, పోలీసు కమీషనరు శ్రీ ఎస్. పి. సత్తార్ ఉన్నారు.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, శ్రీ వల్లూరి బసవరాజుతో సహా అనేకమంది లెజిస్లేచర్లు, కొన్ని సభల సందర్భంలో హైదరాబాదుకు వచ్చిన కేంద్ర ఉప మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్, శ్రీ జి. రాజగోపాల్ ఎం. పి. కూడా విమానాశ్రయానికి వోజరైనారు.

పరిచయాలు పూర్తి అయినాక శ్రీ తానుపిళ్ళైను విమానాశ్రయంలోని ప్రముఖుల గదికి తీసుకుని వెళ్ళారు. అక్కడ జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ ఆయనకు అప్పగించారు. కొంతసేపటికి జనరల్ శ్రీ నగేశ్ బెంగుళూరుకు బయల్దేరారు తర్వాత శ్రీ తానుపిళ్ళై దంపతులు కారులో రాజభవన్‌కు వెళ్లారు.

జనరల్ శ్రీ నగేశ్ దంపతులకు ముఖ్యమంత్రి ప్రభృతులు సాదరపూర్వకమైన వీడ్కోలు యిచ్చారు. ముఖ్యమంత్రి ఆయన మెడలో పూలమాల శారు. శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్‌కు పుష్పగుచ్ఛాన్ని సమర్పించారు. ప్రారంభంలో వారు రాజభవన్ నుండి విమానాశ్రయానికి రాగానే సైనిక దళాలు గౌరవ విన్యాసాన్ని జరిపాయి. జనరల్ శ్రీ నగేశ్ బెంగుళూరు విమానాన్ని ఎక్కబోయేముందు విమానాశ్రయానికి వోజరైన ప్రముఖులతో కరచాలనం చేశారు.

ఆర్థికసంఘాధ్యక్షుడు రాజమన్నార్?

న్యూఢిల్లీ, మే 3 : ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన ఆర్థిక సంఘానికి బదా శ్రీ పి. వి. రాజమన్నార్‌ను అధ్యక్షునిగా నియమించవచ్చునని తెలుస్తున్నది. ఈయన వయస్సు 63 సంవత్సరాలు, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి పదవీవిరమణ కావించారు.

ఈ సంఘంలోని మిగతా సభ్యులపేర్లు ఇంకా తెలియరాలేదు. భారత ప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన చేస్తుందని అనుకుంటున్నారు.

ఆర్థికమంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాలశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ పి సి మాథ్యూస్ ఈ ఆర్థిక సంఘానికి సభ్యుడు-కార్యదర్శిగా నియమించటం జరిగింది (నా ఫెన్)

తారకేశ్వరిపై ఆరోపణలు

దర్యాప్తు అవసరం లేదని అటార్నీ జనరల్

న్యూఢిల్లీ, మే 2 : ఆర్థిక ఉపమంత్రి తారకేశ్వరి సిన్హాపై ఆరోపణల గురించి దర్యాప్తు అవసరం

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. E/S&T/Rect/Kur/1—64

ఆగ్నేయ రైల్వేమీది కుర్దారోడ్ డివిజన్‌లో క్రింద తెలిపిన వుద్యోగములకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థుల వద్దనుండి రైల్వే సర్వీస్ కమిషన్‌చే నిర్ణయింపబడిన దరఖాస్తు పారములను, అన్ని ముఖ్య స్టేషనులనుండి తరము ఒకటికి రూ. 2/- (షెడ్యూల్డు కులము మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రూ. 0-50) చెల్లించి పొంది, సదరు దరఖాస్తులను ఇంగ్లీషులో పూర్తిచేసి, వయస్సు, అర్హతలు, మార్కులీట్లు, అనుభవము, కులము (షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలవారికి మాత్రము) క్లీడ & మొదటి నవాటి అపెన్టిసు చేసుబడిన సర్టిఫికేట్లు కాపీలుతో జతపర్చి, డివిజనల్ సర్వీసల్ ఆఫీసరు, (సిగ్నల్ & టెలికం) ఆగ్నేయ రైల్వే, కుర్దారోడ్‌వారికి రిజిస్టర్డు కవరులో సదరు కవరుపైన, "సిగ్నల్ & టెలికంశాఖలో అప్రెంటీసు ఉద్యోగమునకు దరఖాస్తు" అనుచివరములు వ్రాసి, 2-6-1964 లేదీన లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

గరిష్ఠ వయోపరిమితి సడలింపులు (ఎ) షెడ్యూల్డుకులము, షెడ్యూల్డు తెగలవారికి 5 సంలు, (బి) పనిచేయుచున్న IV వ తరగతి రైల్వేసిబ్బందికి (కాజువల్ లేబర్ మినహా) నిర్ణయించబడిన కనీసపు అర్హతలు కలిగి నిర్ణయించిన ప్రకారము చేయవలసియున్న సర్టిఫికేట్ కలిగియుండిన 10 సంలువరకును, కానీ, సీలింగ్ లిమిట్ ప్రకారము 30 సంలు వరకును, (సి) పనిచేయుచున్న III వ తరగతి రైల్వే సిబ్బందిలో నిర్ణయింపబడిన కనీసపు అర్హతలు కలిగియుండి (సడలింపులేని కేటగిరీ 1 తప్ప) నిర్ణయ ప్రకారం తాత్కాలికముగనైన లేక శాశ్వతముగనైన రైల్వే సర్వీసు చేసియుండిన యెడల 3 సంలు వరకును, (డి) మరియు ఎస్.టి.ఎస్.టి. సర్వీసు అభ్యర్థులకు, రిజర్విస్టులకు, పనిలేని కాందిశీకులకు 30 సంలు వరకును, (ఇ) ప్రెంచిభాషలో విద్య నభ్యసించుచున్న, భారతదేశములోని మాజీ ఫ్రెంచి స్థావరముల అభ్యర్థులకు 5 సంలు వరకును, (ఎఫ్) భారత పౌరుడుగయుండి సిలోన్‌నుండి తిరిగివంపివేసినవారికి (తిరుగుదారుడని తెలుపుటకు సిలోన్‌లోని భారత హైకమీషనరుచే యివ్వబడిన ఒక సర్టిఫికేట్‌ను దాఖలుచేయవలయును.) 3 సంలు వరకును సడలింపులు యివ్వబడును. వయో పరిమితి 1-5-1964 తేదీనాటికి తృప్తికరముగా వుండవలయును.

రైల్వే మరియు ప్రభుత్వ సిబ్బందులు తమ శాఖల అధికారిద్వారా దరఖాస్తులు పంపవలయును. అట్లు పంపునపుడు దరఖాస్తు ఫారములోనే గలచోట అధికారి ఉద్యోగాహోదా ఆఫీసు స్టాంపు వుండవలెను. దరఖాస్తులను 2-6-1964 లేదినగాని లేక ముందుగా చేరునట్లు పంపవలయును.

అన్ని విషయములను జాగ్రత్తగా పూర్తి చేయకున్నయెడల దరఖాస్తులు నిరాకరింపబడును. ఏవిధమైన కాన్వాసింగ్ చేసినా అభ్యర్థి అనర్హుడు కాగలడు.

అభ్యర్థి తన ఇటీవలి పాస్‌పోర్టు సైజు ఫోటోను దరఖాస్తు ఫారములో తగినచోట జతపర్చవలెను.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు విజయవంతముగా శిక్షణ పూర్తిచేసిన తరువాత 5 సంల కాలము రైల్వే అడ్మినిస్ట్రేషన్ కోరినయెడల పనిచేయగలనని అగ్రిమెంటు బాండును వ్రాసి యివ్వవలసియుండును. లేనిచో అట్టివారు శిక్షణ పొందుటకైన అన్ని ఖర్చులతోబాటు, శిక్షణ కాలములో యివ్వబడిన పూర్తి స్టయిఫండ్‌ను తిరుగ చెల్లించవలసియుండును. అటువంటి అగ్రిమెంటు తల్లి తండ్రులచే గాని, పోషకునిచేగాని అటెస్టు చేయవలయును.

ఎన్నుకోబడిన 1, 2, 3, 4 కేటగిరీల అభ్యర్థులు సెక్యూరిటీ సొమ్ము క్రింద రు. 25/- చెల్లించవలెను. అప్రెంటిస్ కాలములో శిక్షణ సరిగ పూర్తి చేయనిచో లేక పై తెలిపిన ఏ షరతులైనను పాటించనిచో రైల్వేవారిచే ఈ సొమ్ము భుక్త పరచబడును.

శిక్షణ విజయవంతమైన తరువాత ఉద్యోగములో చేర్చుకొను విషయములో ఎట్టి గ్యారంటీ యివ్వబడదు.

కేటగిరి నెం 1: అప్రెంటిస్ బ్లాక్ స్మిత్ మైనర్ (గ్రేడు II: 7 ఖాళీలు. (షెడ్యూల్డు కులమువారికి 2 ఖాళీలును, షెడ్యూల్డు తెగలవారికి 1 ఖాళీయు కేటాయించబడును.) శిక్షణ: 2 సం॥ స్టయిఫండు రు. 110-3-113 లో అంగీకరించిన డి. ఎ. శిక్షణ విజయవంతముగా పూర్తిచేసిన తర్వాత జీతం స్కేలు రు. 130-212 (ఎఎస్) లో ఉద్యోగము ఇవ్వబడును. వయస్సు: 18-22 సం॥ అర్హతలు: మిడిల్ తరగతివరకు చదివియుండి, మెకానికల్ ట్రేనింగ్ ఒసగబడు ఏ గుర్తించిన టెక్నికల్ సంస్థలోనైనను విజయవంతముగ ఎలెక్ట్రికల్ మెకానికల్ కోర్సు పూర్తిచేయవలెను. లేక ఖ్యాతిగల సంస్థ లేక ఒర్క్‌షాపులో ఎలెక్ట్రికల్, మెకానిక్‌గా కనీసము 3 సంలు అనుభవము వుండవలెను.

కేటగిరి నెం 2: అప్రెంటిస్ బ్లాక్ స్మిత్ మైనర్ (గ్రేడు III: (ఆర్టిసన్) 5 ఖాళీలు. (షెడ్యూల్డు కులమునకు 1 ఖాళీయు, షెడ్యూల్డు తెగలకు 1 ఖాళీయు కేటాయించబడినది) శిక్షణ, వయోపరిమితి, అర్హత: కేటగిరి 3లోని రీతిగ.

కేటగిరి నెం 3: (అప్రెంటిస్ సిగ్నల్ మెయింటైనర్ (గ్రేడు III: (ఆర్టిసన్): 10 ఖాళీలు (షెడ్యూల్డు కులమువారికి 2 ఖాళీలు, షెడ్యూల్డు తెగల వారికి 1 ఖాళీయు కేటాయించబడినది). శిక్షణ: ఒక సంవత్సరము స్టయిఫండు రు.110/-లో అంగీకరించిన డి.ఎ.శిక్షణ విజయవంతముగ పూర్తిచేసిన తర్వాత జీతం స్కేలు: రు. 110-180 (ఎఎస్)లో ఉద్యోగమివ్వబడును. వయస్సు: (కేటగిరి 2,3లకు) 18-25 సం॥ అర్హతలు: మెకానిక్ ట్రేనింగ్ ఒసగబడు ఏ గుర్తించిన టెక్నికల్ సంస్థలో వైరేసు నిబంధనలము ఎలెక్ట్రికల్ ఫిట్టర్ కోర్సు (కేటగిరీ 2 వకు) మెకానికల్ ఫిట్టర్ కోర్సు (కేటగిరీ 3 వకు) పూర్తిచేసి యుండవలెను. లేక స్కిల్డు ఆర్టిసన్‌గ యుండవలెను.

(ఇంటర్వ్యూ సమయమున వాస్తవమైన టెస్టునుబట్టి అర్హతను సరిచూడబడును.)

కేటగిరి నెం. 4: అప్రెంటిస్ పెలికం మెయింటైనర్ (గ్రేడు III(ఆర్టిసన్) 5 ఖాళీలు (షెడ్యూల్డు కులమువారికి 1 ఖాళీయు, షెడ్యూల్డు తెగలవారికి 1 ఖాళీయు కేటాయించబడును.) శిక్షణ: 6 నెలలు. స్టయిఫండు క్రింద రు. 110/- లో అంగీకరించిన డి. ఎ. ఇవ్వబడును. శిక్షణ విజయవంతముగ పూర్తిచేసిన తర్వాత జీతం స్కేలు రు. 110-180 (ఎఎస్) లో ఉద్యోగమివ్వబడును. వయస్సు: 18-25 సం॥ అర్హతలు: మెకానికల్ ట్రేనింగ్ ఒసగబడు ఏ గుర్తించిన టెక్నికల్ సంస్థలో నైనను విజయవంతముగ ఎలెక్ట్రికల్ మెకానికల్ కోర్సు పూర్తిచేయవలెను. లేక ఖ్యాతిగల సంస్థ లేక ఒర్క్‌షాపులో ఎలెక్ట్రికల్, మెకానిక్‌గా కనీసము 3 సంలు అనుభవము వుండవలెను.

కేటగిరి నెం. 5: అప్రెంటిస్ వైర్ లెస్ మెకానిక్ II తరగతి: 3 ఖాళీలు (షెడ్యూల్డు తెగలవారికి 1 ఖాళీ కేటాయించబడినది) శిక్షణ: ఒక సంవత్సరం రూ.110/- స్టయిఫండ్‌తో అంగీకరింపబడిన కరువు భత్యములోను, శిక్షణ కాలము ముగిసిన పిమ్మట పై తెలిపిన ఉద్యోగములో రూ. 110-180(AS) స్కేలులో నియమింపబడుదురు. వయస్సు: 18 నుండి 25 సంవత్సరములు. అర్హతలు: మిడిల్ స్టాండర్డువరకు చదివియుండునను. (మెట్రిక్యులేషన్‌వరకు గల ఉన్నతవిద్యను అదనపు అర్హతగా గుర్తింపబడును.) (i) సాంకేతిక శిక్షణ కేంద్రాలయొక్క (మినిస్ట్రీ ఆఫ్ లేబర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా) రేడియో మెకానిక్స్ కోర్సుయందు లేక సిటీ, మరియు గిల్డ్స్ ఆఫ్ లండన్ ఇన్‌స్టిట్యూట్స్ రేడియో మరియు సర్వీసింగ్ సర్టిఫికేట్ పరీక్షలో లేక సమానమైన యే యితర పరీక్షయందు ఉత్తీర్ణులయినను లేక (ii) యెన్నదగిన రేడియో ఇంజనీర్స్ ఫారమ్‌నందు లేడియో మెకానిక్‌గ కనినమూడు సంవత్సరములు పనిచేసి యుండవలయును.

దరఖాస్తు పారములు, ప్రాస్పెక్టసులు, యితర వివరములు కావలసినవారు ప్రిన్సిపాల్, కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్ వారికి రు. 4/- మనియార్డరుచేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్.

* వర్గ ప్రకటనలు *

కావలెను

కేసరి హైస్కూలు, టి. నగర్, మద్రాసు-17 వారికి తేదీ 11-6-64 నుండి దిగువ తెలిపిన అసిస్టెంటులు (తెలుగు మీడియం) కావలెను.

1. సైన్సు - బి.ఎస్‌సి., బి.ఇడి. ఇంగ్లీషులో ప్రావీణ్యత ఉండవలెను.
2. గ్రేడ్ II - తెలుగు పండితుడు (విద్వాన్).
3. ఒక సెకండరీ గ్రేడ్ ట్రైన్డ్ - ఇంగ్లీషు నందు ప్రావీణ్యత ఉండవలెను.
4. ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (హయ్యర్)

దరఖాస్తులను క్రింది సంతకపుదారునికి తేదీ 30-5-64 వగాని లేక అంతకుముందు గాని అందునట్లు పంపుతూ, ఒక కాపీని డిస్ట్రిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసరు, మద్రాసు సౌత్, మద్రాసు-6 వారికి పంపవలెను.

దివాన్ బహదూర్
వి. వి. శ్రీహరిరావునాయుడు,
బి.ఎ.,బి.ఎల్.,
సెక్రటరీ, కేసరి ఎడ్యుకేషన్ సొసైటీ,
19, రామన్ వీధి, టి. నగర్, మద్రాసు-17.

ఫోన్ నెం.: 370 తంతి: 'MEDICAL'

కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్ (ఆంధ్రప్రదేశ్)

ఎం.బి.బి.ఎస్. లో 5½ సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ కోర్సు మరియు రెండు సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ కోర్సులలో (అక్షరక్రమ ఖాళీలు) మొదటి సంవత్సరపు ప్రవేశములకు ఆంధ్రప్రదేశ్ వారులైయుండి, కనీసము 16-17 సంవత్సరములు వయస్సు గలిగి, పి.యు.సి., హెచ్.ఎస్‌సి. (మల్టీపర్పస్) సీనియర్ కేంబ్రిడ్జి మరియు బి.ఎస్‌సి./ఎం.ఎస్‌సి లలో బయాలజీ (గ్రూపులో I & II తరగతులు కలిగియుండిన అభ్యర్థుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. మొదటి సంవత్సరము ఎం.బి.బి.ఎస్. ఇంటిగ్రేటెడ్ కోర్సునకు సీట్లు క్రిందివిధంగా కేటాయింపబడినవి.

(ఎ) తెలంగాణా ప్రాంతపు అభ్యర్థులకు: 85
(బి) ఆంధ్రప్రాంతపు అభ్యర్థులకు: 15
100

దరఖాస్తు పారములు, ప్రాస్పెక్టసులు, యితర వివరములు కావలసినవారు ప్రిన్సిపాల్, కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్ వారికి రు. 4/- మనియార్డరుచేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్.

మద్రాసు వార్తలు

కొత్త గవర్నరు ఊరేగింపు: మే 4 వ తేదీ కార్యక్రమం

మద్రాస్, మే 2: శ్రీ జయచామరాజ వడియార్ మద్రాస్ గవర్నరుగా పదవిని స్వీకరించే నిమిత్తము ఉదయం 9-50 లకు గిండి రాజభవన్‌నుండి బయలుదేరి వాంటు రోడ్ మీదుగా రాజలాంఛనాలతో ఊరేగింపుగా ఉదయం 10-10 లకు రాజాజీ హాల్‌కు చేరుకుంటారు.

యాత్రాభివృద్ధి పథకాలు

మద్రాస్, మే 2: ప్రాంతీయ యాత్రీక సలహాసంఘం లేదు సమావేశమైనప్పుడు దక్షిణాదికి సంబంధించినయాత్రాభివృద్ధి పథకాలను పరిశీలిస్తారు. సమావేశానికి కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ, రాజ్ బహదూర్ అధ్యక్షత వహిస్తారు. మద్రాస్, మైసూరు, ఆంధ్ర, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలనుండి టూరిజమునకు సంబంధించిన మంత్రులు ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

మద్రాస్‌లో మే దినోత్సవము

మద్రాస్, మే 2: మద్రాస్‌లోని కార్మికులు నిన్న అత్యుత్సాహంతో మే దినోత్సవము జరుపుకున్నారు. తిలక్‌ఘాట్‌లో జరిగిన బహిరంగసభలో కార్మిక నాయకులు మే దినోత్సవ ప్రాధాన్యముగూర్చి చెప్పారు. హార్బర్‌వర్కర్లు, పెద్ద ఊరేగింపుగా సభ దగ్గరకు వచ్చారు.

గోనెసంచుల వర్తక సంఘం

మద్రాస్, ఏప్రిల్ 29: ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశములో 1964-65 సంవత్సరానికి ఈ క్రిందివారు మద్రాస్ గోనెసంచుల సంఘం కార్యనిర్వాహకులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ యం.మయాండినాడార్, ఉపాధ్యక్షులు —శ్రీ యం.పుల్లయ్యచెట్టి, శ్రీ ఆర్.కె.జానకయ్యచెట్టి, గౌరవ కార్యదర్శి: శ్రీ వి.రంగనాథం, శ్రీ ఆర్.దేవరాజులచెట్టి, గౌరవ కార్యదర్శి: శ్రీ పి.ఎం. మహమ్మద్ దావూద్, మరో 9మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకుంటారు.

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెసు ఓటమి

అధ్యక్షునిచే దర్యాప్తు సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 1: ఇటీవల రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుకు లభించిన పరాజయాలనుగూర్చి దర్యాప్తు చేయటానికి కాంగ్రెసు అధ్యక్షుడు ముగ్గురు సభ్యులతో ఒకసంఘాన్ని నియమించారు.

ఈ సంఘంలోని సభ్యులు శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ గుల్జారీలాల్‌నందా, శ్రీ ఎస్. కె. పాటిల్. కేంద్రపార్లమెంటరీబోర్డు నిన్న ఇక్కడ సమావేశమై ఈ సంఘాన్ని నియమించే అధికారాన్ని కాంగ్రెసు అధ్యక్షునికి యిచ్చింది.

కాంగ్రెసు అవజయాలపై నివేదికలను పంపించవలసిందిగా బీహారు, పంజాబు, కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలను కోరగా అని ఈ విషయంలో దర్యాప్తుచేయటానికి సంఘాలను ఏర్పాటుచేశామని మాత్రమే వ్రాశాయని అందువల్ల ఈ సంఘాన్ని ఏర్పాటుచేయవలసి వచ్చిందని పార్టీప్రతినిధి ఒకరు తెల్పారు. ఈ విషయంలో తన అభిప్రాయాలను ప్రకటిస్తూ నిన్న అఖిలభారతకాంగ్రెసు సంఘం బోర్డుసభ్యులకు ఆరువుటల కరపత్రాన్ని పంచిపెట్టింది.

మైసూరు రాష్ట్రంలో పునరావాసపు తీర్పాట్లు

బెంగుళూరు, ఏప్రిల్ 29: తూర్పు పాకిస్తాన్ కాందిశీకుల కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు మైసూరురాష్ట్రంలో తగు కేంద్రాలను సందర్శించవలసిందిగా కేంద్ర పునరావాస శాఖమంత్రి శ్రీ త్యాగిని అహ్వానించినట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడ పత్రికావిలేకరులకు చెప్పారు.

వెయ్యికాందిశీకుల కుటుంబాలకు రైచూర్ జిల్లాలోపునరావాసం కల్పించేందుకుమైసూరు ప్రభుత్వం యీవరకే ఏర్పాట్లు చేసింది. మరికొంత మంది కాందిశీకులకు బెల్గాం ఉత్తర కెనరాజిల్లాలలో పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోబడుతున్నవి.

క్రీడారంగం

సోవియెట్ పద్ధతులలో వెయిట్ లిఫ్టర్‌లకు శిక్షణ.

కలకత్తాలో శిక్షణ కేంద్రం నిర్వహణ

కలకత్తా, మే 3: వచ్చే అక్టోబర్ లో టోకియోలో జరుగనున్న ప్రపంచం ఒలింపిక్ పోటీలకు భారత వెయిట్ లిఫ్టింగ్ జట్టును ఎన్నుకొనే నిమిత్తం ఇచ్చట వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య శిక్షణ కేంద్రంనిర్వహిస్తున్నది.

క్రింది వెయిట్ లిఫ్టర్‌లకు ఉన్నత శిక్షణ ఇవ్వదలించబడింది:

శ్రీ కామినేని ఈశ్వరరావు (మైసూర్-అర్జున అవార్డు) (హీత), హెచ్. పి సింగ్, ఎస్. ఎల్. షాహ్ (సర్వీసెస్), ఎ.కె. దాస్, ఎల్. కె. దాస్, ఎ.ఎస్. ఘోష్, ఎస్. ఎస్. దాస్, ఎస్. ఏ. రావు, మొదలైదాస్ (రైల్వేస్), ఒలింపిక్‌సింగ్ (ఢిల్లీ).

అధునాతన సోవియెట్ విధానాలలో శ్రీ అముజా చక్రవర్తి శిక్షణనిస్తారు.

స్పోర్ట్స్ మ్యూజియమ్

న్యూఢిల్లీ, మే 2 —ప్రముఖ భారత క్రీడాకారుల విజయాలను, సాధనలను, కృషిని చిరస్మరణీయం చేసే ఉద్దేశంతో పాటియాలాలోని జాతీయ క్రీడాసంస్థలో ఒక మ్యూజియమ్ తలపెట్టబడింది.

మేటి క్రీడాకారుల సావనీర్‌లు, వారి రికార్డులు, చారిత్రక విశేషాలు ముప్పగునవి మ్యూజియమ్‌లో ఏర్పాటు చేయబడగలవు.

కాకినాడలో ఆటలపోటీలు

కాకినాడ, మే 1: కాకినాడ హైమునిసిపాల్టీ మొదటి వార్షికోత్సవము పి. ఆర్. గవర్నమెంటు కాలేజి ఆవరణలో ఇటీవల జరిగింది. కళ్లెకరు డాక్టరు రామ్ కె. వేపా అధ్యక్షత వహించారు. శ్రీ దంటు భాస్కరరావు (ఎం. ఎల్. ఏ) ప్రధాన అతిథిగా ఉన్నారు. ఆటలలో గెలుపొందినవారికి కలెక్టరు సతీమణి శ్రీమతి చంద్రవేపా బహుమతులు పంచిపెట్టారు. జాలీ—జిక్కీడ్ (పోలీసు కుక్క) నేరస్థులను పట్టుకునే ప్రదర్శనము చూపబడెను.

శ్రీ ఎస్. సత్యనారాయణ (డి. ఎస్. పి) హైమునిసిపాల్టీ నివ్వనవులు జరిపించిరి. శ్రీ జె. (పవరయ్యరావు (రిజర్వు పోలీసు ఇన్‌స్పెక్టరు, హైమునిసిపాల్టీ) రూటు మార్చి నడిపించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. రాఘవేంద్రరావు స్వాగత మిచ్చారు.

వంద మీటర్ల పరుగులో పి. సుకుమార్‌కు మొదటి బహుమానము, డి. సుబ్రహ్మణ్యానికి రెండవ బహుమానము వచ్చింది. స్లో సైకిలు రేస్‌లో వి. భూషణానికి మొదటి స్థానము, వి. రంగారావుకు రెండవస్థానం లభించింది. టగ్ ఆఫ్ వార్‌లో రెండవ కంపెనీ గెలిచింది. విజేత వేషధారులకు కూడా బహుమతు లివ్వబడెను.

హైమాగార్డుప్పు రెండవ కంపెనీ కమాండరు శ్రీ బి. శేషగిరిరావు వందనములతో కార్యక్రమము ముగిసింది. (స్వ. వి)

కార్పరేషన్ ఎన్నికలు

కాంగ్రెస్‌కు కార్మికులమద్దతు

హైదరాబాద్, మే 1: కార్పరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసము పూర్తిగా కృషిచేస్తామని జాతీయ కార్మిక కాంగ్రెసు నాయకులు నగర కాంగ్రెసు సంఘానికి హామీ ఇచ్చారు.

నగర కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ యర్రం సత్యనారాయణ జాతీయ కార్మిక కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు సంజీవరెడ్డి, ఎం. ఎం. హషీం, టి. అంజయ్య నవాజ్ ఖాన్‌లను కలుసుకున్నారు. కార్పరేషన్ ఎన్నికలో కాంగ్రెసుతో జాతీయ కార్మిక కాంగ్రెసు సంపూర్ణంగా సహకరించాలని నిశ్చయించబడింది.

నగర కాంగ్రెసు సంఘం కార్పరేషన్‌లోని అన్ని స్థానాలకు పోటీ చేస్తున్నది. నిన్న రాత్రి 8 గంటల వరకు నియోజక వర్గాలు అన్నిటి నుండి 314 దరఖాస్తులు వచ్చాయి.

జనసంఘం తాలూకా నగర కార్యవర్గము కాంగ్రెసును వోడించే నిమిత్తము జాతీయ ప్రతిపక్షాలతో సాధ్యమైనంత వరకు సర్దుబాటు చేసుకోవాలని తీర్మానించారు. ఎన్నికలకుగాను అయిదుగురు సభ్యులతో ఒక సివిక్ బోర్డును ఏర్పాటు చేశారు. శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ, డా. వి. వి. ఎస్. శర్మ, వోంప్రకాశ్, వి. రామారావు, సి. వెంకటకృష్ణ, సికింద్రాబాద్ సివిక్ బోర్డులో సభ్యులుగా ఉన్నారు. ఇతర పార్టీలు నిరాకరించిన వారిని చేర్చుకో కూడదని తీర్మానించారు.

మండల కాంగ్రెసు సంఘాల అభిప్రాయాల దృష్ట్యా కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను నికరము చేయడానికి మే 5 న నగర కాంగ్రెస్ సివిక్ బోర్డు సమావేశ మవుతుంది. గత ఎన్నికల్లో కంటే ఈసారి ఎన్నికల్లో పాల్గొనుటకు ఎక్కువమంది స్త్రీలు ముందుకు వస్తున్నారు.

ఢిల్లీలో షేక్ అబ్దుల్లాకు స్వాగతము

జనసంఘం నాయకుని వ్యాఖ్య

హైదరాబాద్, మే 1: "రాజ్యాంగము కాపీలను దహనము చేసిన డి. ఎం. కె. నాయకుల కంటె షేక్ అబ్దుల్లా ప్రమాదకరమని" జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపేయీ న్యూఢిల్లీలో షేక్ అబ్దుల్లాకు లభించిన ఘన స్వాగతముపై వ్యాఖ్యానిస్తూ చెప్పారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ షేక్ అబ్దుల్లా భారత రాజ్యాంగమునే ఎదిరిస్తున్నారని శ్రీ వాజపేయీ అన్నారు.

"భారత పౌరుడని చెప్పటానికి ఆయన నిరాకరించారు. 'కాశ్మీర్ సుల్తాన్' అన్న రీతిగా ఆయనకు ఢిల్లీ స్వాగత సత్కారాలు జరిగాయి. కాశ్మీర్‌కు మరికొంత స్వాతంత్ర్యము ఇచ్చి భారత (ప్రభుత్వము ఒక మెట్టు దిగుతుందేమోనని అనుమానము ప్రజల్లో ఆర్తికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన వలన ఏర్పడింది. సంపూర్ణమైన కార్యక్రమమును తిరుగకోడటము మొదలుపెట్టితే ఇక దానికి అంతం అంటూ ఉండదు. భూటాన్‌లో చైనా ప్రమేయం స్పష్టంగా కన్పిస్తున్న ఇటీవలి సంఘటనల ద్వారా నైనా జాతీయ సమైక్యతకు, విచ్ఛిన్నానికి మధ్యే మార్గము అంటూ లేదని భారత (ప్రభుత్వము గుర్తించాలి."

అబ్దుల్లా స్నేహితులు కొందరు సిక్కిం భూటాన్ మాదిరిగా కాశ్మీర్‌లోయకు స్వాతంత్ర్యము ఉండాలని అంటున్నట్లు శ్రీ వాజపేయీ చెప్పారు. ఈ సూచన చాలా ప్రమాదమైనది గనుక నిరాకరించాలని ఆయన చెప్పారు.

కాశ్మీర్ విషయంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ శ్రీమ. రాజగోపాలాచారి భావాలతో తాము ఏకీభవించడములేదని శ్రీ వాజపేయీ అన్నారు.

జపానులో 'మే' దినోత్సవాలు

పోరాటాలు; అరెస్టులు

టోక్యో, మే 2: జపానులో జరిగిన మే దినోత్సవాలు పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య సంఘర్షణలుగా పరిణమించాయి. టోక్యోలో, ఒసాకాలో, క్యోటోలో ఇట్టి అల్లర్లు జరిగాయి. ఇరువర్గాలలోను చాలా మంది క్షతగాత్రులైనారు.

ఈ అల్లర్లలో 8 మందిని అరెస్టు చేశారు.

టోక్యోలో విద్యార్థులు పాములుగా వంకరల పద్ధతి నడకతో ఊరేగింపులు సాగించారు. పార్లమెంటు భవనంముందు తిష్టవేసి పోలీసులమీద రాళ్లు రువ్వారు. గొట్టాలతో నీళ్లుకొట్టి పోలీసులు వారిని చెదరకొట్టారు.

ఒసాకాలో ఇద్దరు పోలీసులను అస్త్రశస్త్రాలతో చీల్చారు. ప్రదర్శకులలో 6 గురికి దెబ్బలు తగిలాయి. 5 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

క్యోటోలో నెయ్యిమంది విద్యార్థులు పోలీసులతో ఘర్షణ పడ్డారు.

కాందిశీకులకు సహాయం

సాలూరుప్రజల వితరణ

సాలూరు, ఏప్రిల్ 30: ఒరిస్సాలోని 'సుందెడ' శిబిరాన్ని వదలిపెట్టి కాలినడకన కలకత్తా వెళ్లుతూ, ఈ నెల 26వ తేదీన వెయ్యిమంది తూర్పుపాకిస్తాన్ కాందిశీకులు యిక్కడికి రాగా వారికిగాను సాలూరు పట్టణ ప్రజలు విరాళాలు యిచ్చారు.

సాలూరు తహసిల్దారు ఈ కాందిశీకుల నందరినీ సాలూరు మున్సిపల్ సరిహద్దులలో నిశ్రమింపజేసి తమ సిబ్బంది సహాయంతో పట్టణ ప్రజలనుండి విరాళాలు సేకరించి, బియ్యం బేడలు వగైరా కాందిశీకులకు పంచిపెట్టారు. శ్రీ కె.వి.నారాయణదొర సహాయముతో కాందిశీకులు వంట చేసుకుని తిన్నారు. ఆ తరువాత, పట్టణ ప్రజలు ఏర్పాటుచేసిన బారీలలో కాందిశీకులు నిజయనగరానికి పోయారు. కాందిశీకులు నిజయనగరంనుండి రైలులో కలకత్తా వెళ్లదలచారు. సాలూరు పట్టణ ప్రజలు చేసిన ఏర్పాట్లకు కాందిశీకులు సంతృప్తిచెందారు.

ఈ కాందిశీకులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 7 గంటలకు ఆంధ్ర సరిహద్దు ప్రవేశించారు. 'సుసుబెడ' లో ఉండవలసిందిగా ఒరిస్సా అధికారులు కాందిశీకులకు సమాచారమిచ్చారు. కాని లాభంలేక పోయింది.

కడపజిల్లా కాంగ్రెస్‌కు తాత్కాలిక కార్యవర్గం

పి. సి. సి. అధ్యక్షునిచే ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 25: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు పి.సి.సి. కార్యవర్గము మే 4న విజయవాడలో ఏకగ్రీవముగా చేసిన తీర్మానమును పురస్కరించుకుని కడపజిల్లా కాంగ్రెసుసుకు ఈ క్రిందివారితో తాత్కాలిక (అడ్‌హాక్) కార్యవర్గమును ఏర్పాటు చేశారు.

శ్రీ డి.నారాయణరెడ్డి, యం.యల్.సి. (కడప) అధ్యక్షుడు, శ్రీ యస్. గోపాలరెడ్డి, కార్యదర్శి, శ్రీ జి.హనుమంతరెడ్డి కార్యదర్శి

సభ్యులు: శ్రీయుతులు టి.నరసింహారెడ్డి, జమ్మలమడుగు; కె.సీతారామయ్య, ప్రొద్దుటూరు; ఎస్.సుబ్బారెడ్డి బద్వేల్; వి.వెంకటరెడ్డి, కమలాపురం; పి.బసిరెడ్డి, కడప; మహమ్మద్ రహంతుల్లా, కడప; ఆర్.చంద్రావోబులరెడ్డి, ప్రొద్దుటూరు; ఎస్.శంభురెడ్డి, కడప; కె.రామసుబ్బమ్మ, కడప; బి.రామారెడ్డి; బద్వేల్; డి. వి.నారాయణరెడ్డి, పులివెందల; హబిబుల్లా సాహెబ్, రాయచోటి; రాజాగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి), ఎం.జాన్, మాధవరం; జి.సుబ్బానాయుడు, కడప; త్రిది. పీరారెడ్డి చిన్నకేశము పల్లి; యస్. పుల్లారెడ్డి, కమలాపురం, ఎస్.శంభురెడ్డి (గంగిరెడ్డిపల్లి); కె.రామసుబ్బారెడ్డి, పెండ్లిమర్రి; ఎం.వెంకటసుబ్బారెడ్డి, కరమపల్లి; ఎస్. జి. మహబూబ్ సాహెబ్, రాజంపేట.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, మే 5

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ. 6-30 కార్యక్రమ వివరణ 6-45 (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంకీర్తనం భక్తిపాటలు) 7-30 మంగళా పోత్‌దార్: మీరా, సూరదాస్ భజన్ 7-45 రాగమంజరి 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము ప్రసంగం 1-00 (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 వసంతాశం 6-20 మంగళా పోత్‌దార్: భజన్ 6-30 నగరవాణి నగర శ్రోతలకు 7-15 కన్నడ శ్రోతలకు 7-30 ఆంధ్రదేశపు జానపదగేయాలు 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరు కోరిన పాటలు 8-30 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ 8-55 నేటి విశేషం 9-15 ఉ. వా. 9-30 విశ్వవిద్యాయాలకు 10-00 ఎస్.సి.ఆర్. భజ్: ఖయాల్ 10-35 ప్రసారసమాప్తి

హైదరాబాద్ (బి)

(

'కాశ్మీర్‌లో ఇప్పటిస్థితి మార్చయత్నిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు'

అబ్దుల్లాకు దేశీయాంగమంత్రి నందా హెచ్చరిక

వివిధనాయకులతో మంతనాలలో భారత వైఖరి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 2 :

కాశ్మీర్ విషయంలో అందరికీ తెలిసిఉన్న భారతప్రభుత్వ వైఖరిని షేక్ అబ్దుల్లాకు స్పష్టంచేయటం జరిగింది. ఆయనకు, కేంద్రనాయకులకుమధ్య నేడిక్కడ జరిగిన పెక్కుగోష్ఠులలో భారత వైఖరి విదితం చేయబడ్డది.

రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో జరిగిన సమావేశంలో లూ చర్చలు పరుగుగా ప్రారంభమైనాయి. ఈ ఉభయ లగోష్ఠి దాదాపు రెండుగంటలసేపు జరిగింది.

అటు తరువాత మధ్యాహ్నం సందు సమయంలో ప్రధానమంత్రితో ఆయనకు చర్చలు జరిగాయి. దీనికి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌గూడా ఆహ్వానింపబడ్డారు.

సంతమందిలోను అవరాహ్నం, దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా కొంతవరకు విస్తృతంగా మాట్లాడారు. వీరిద్దరికీ చాలసేపు సంభాషణ జరిగింది.

కాశ్మీర్‌లో యథాస్థితిని మార్చటానికి ఏ మాత్రం యత్నించినదానివల్ల తీవ్ర పరిణామాలు తప్పవని శ్రీ నందా, షేక్‌కు స్పష్టం చేశారు.

కాశ్మీర్‌లోను, మిగతా ఉపఖండంలోను సుస్థిరత, పురోభివృద్ధులను షేక్‌కోరుకుంటున్నట్లయితే "మనము ఉన్నచోటనే ఉందాము" అని శ్రీ నందా ఆయనకు సూచించారు.

మిగతా దేశంలో కాశ్మీర్ మరింత సమైక్యతతో నేపోటులోనూ, పాలన వ్యవస్థలో తగు మార్పులు తీసుకురావటంద్వారాను, రష్ట్రీ భవిష్యత్తుకుకేంద్రంఉన్నదని గూడా దేశీయాంగ మంత్రి షేక్‌కు విజ్ఞప్తిచేశారు. అయినా, ఉభయులకు అంగీకార యోగ్యమైన అరాం ఏదీ లూ చర్చలద్వారా బయటపడలేదు. షేక్ నిర్దుష్టమైన ప్రతిపాదనలకు వేటినీ సూచించలేదు.

ఏ పరిష్కార మార్గమైనప్పటికీ, భారత, పాకిస్తాన్, కాశ్మీర్‌లకు ఆమోదయోగ్యంగా ఉండాలనిమాత్రం ఆయన వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

భారత్‌లో కాశ్మీర్ చేరిక స్వల్పవిషయమని అదివరకు చర్చలలో అంతగా రాలేదనీ షేక్ విలేకరులగోష్ఠిలో చెప్పారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య సయోధ్యకు వెలకొల్పవలసిన అవసరాన్నిగురించి ఆయన నొక్కి చెప్పారు. ఈ ఉభయ దేశాలను ముఖ్యంగా రెచ్చగొడుతున్న అంశం కాశ్మీర్ ఆయినందువల్ల, కాలుల నిటివ్రమోరాన్ని పరిష్కరించటానికి ప్రదర్శించబడిన ధైర్యం, సాహసాలతో యీ సమస్యను పరిష్కరించాలని ఆయన తెలిపారు.

ఉపఖండం యొక్క రక్షణను అవిభాజ్య వ్యవహారంగా ఆయన చిత్రించారు.

షేక్‌అబ్దుల్లా చర్చలు యింతటితో ముగియబోవనీ, మూడువారాల తరువాత దేశీయాంగ మంత్రి శ్రీ నందా, శ్రీనగర్ దర్శించినప్పుడు ఆయ తిరిగి కొనసాగలవనీ తెలుస్తున్నది.

కాశ్మీర్‌లో మధ్యంతర ఎన్నికలను గురించిన ప్రసక్తి ఏదీ నేటి చర్చల్లో రాలేదు.

ఈ ఎన్నికలకోసం షేక్ అడగటంగాని, ఆయనతో గత నాలుగురోజులుగా జరుపుతున్న చర్చల్లో భారత ప్రభుత్వం సూచించటంగాని జరుగలేదు.

షేక్‌అబ్దుల్లా అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారినిగూడా కలుసుకున్నారుగాని కాశ్మీర్‌నుగురించి వివరంగా చర్చజరుగలేదని అధికారరీత్యా తెలియజేయబడ్డది.

షేక్ యింకా, వ్యాపారసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఆశోక్‌మెహతాను, సోషలిస్టు నాయకుడు శ్రీ రాజ్‌నారాయన్‌ను, ఆలిఘర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ జ్ఞదుద్దీన్ తాయ్జీని శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్‌లాంటి కొందరు పార్లమెంటు సభ్యులనుగూడా కలుసుకున్నారు.

షేక్‌అబ్దుల్లా ప్రతినిధి వాలానామనూదీ, యీ చర్చల వన్నిటినీ సమీక్షిస్తూ, అవి సంతృప్తికరంగా కొనసాగుతున్నాయన్నారు.

కాశ్మీర్‌లో యథాస్థితి : నందా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 2: కాశ్మీర్‌లో ఈనాడున్న పరిస్థితిని ఏమాత్రం తప్పించినా తీవ్రపరిణామాలు తప్పవని దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా, షేక్‌అబ్దుల్లాకు స్పష్టంచేశారు.

శ్రీ నందా నివాసవద్ద గంటన్నరపాటుగా జరిగిన ఈ చర్చలకు మిర్ అస్లాల్ బేగ్, మౌలానామసూదీలుగూడా హాజరైనారు.

చర్చల అనంతరం, దేశీయాంగ మంత్రి విలేకరులతో మాట్లాడుతూ, "పరిధంగా చూచినా కాశ్మీర్, భారత అంతర్భాగమని షేక్‌కు స్పష్టం చేసినట్లు తెలియజేశారు. కాశ్మీర్‌లో ప్రతి ఒక్కరూ స్థిరపడి, సుగతాదేశంతో పూర్తి ఐక్యతను వెలకొల్పు కొనేటట్లు చేయటమే ఉత్తమ విధానమని గూడా షేక్‌కు సూచించి ఉన్నట్లు ఆయన చెప్పారు.

దీనికి షేక్‌అబ్దుల్లా యిచ్చిన సమాధానాన్ని గురించి ప్రస్తావించగా ఆయన తనలో ఏకీభవించలేదనీ, యిది పూర్తి పరిష్కార మార్గం కానట్లు ఆయన భావిస్తున్నాడనీ శ్రీ నందా చెప్పారు.

మత సామరస్యాన్ని గురించి, సంప్రదాయ ప్రణాళికలద్వారా కాశ్మీర్ ప్రజల జీవన పరిస్థితులను అభివృద్ధి పరచటానికి తీసుకున్న చర్యలనుగురించి తాను, షేక్‌తో సంభాషించానని శ్రీ నందా చెప్పారు.

బీహార్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో యిటీవల చెలరేగిన మతకల్లోలాలపై శ్రీ జయప్రకాష్ నారాయన్ చేసిన ప్రకటన అతిశయోక్తులతో కూడినదిగాను, తప్పుదోవ పట్టించేదిగాను, ఉన్నదని మంత్రి అన్నారు.

మతకల్లోలాలకు గురిఅయిన ప్రదేశాల్లో తానుజరిపిన పర్యటనలను ప్రస్తావించి, అల్ప సంఖ్యాకులను చెందిన ఒక్కప్రాణిని కాపాడటానికిగూడా, ఆయా ముఖ్యమంత్రులు, రాష్ట్రీయొక్క యావద్బలాన్ని వినియోగించి కృషి చేశారన్నారు. ఈ దృష్ట్యా పరిశీలించినప్పుడు, శ్రీ నారాయన్ ప్రకటన ఎంత ఆతిశయోక్తులతో కూడుకొనిఉన్నదీ స్పష్టంఅవుతుందని ఆయన తెలిపారు.

'భారత పాకిస్తాన్‌లను సమానం చేయటం తగదు'.

మతకల్లోలాలను వ్యవహరించేందుకు పాకిస్తాన్ తీసుకున్నచర్య భారతదేశం తీసుకున్న చర్యలతో ఏ మాత్రం పోల్చదగినదిగా లేదనీ, యీవిషయంలో భారత పాకిస్తాన్‌లను ఒకే గాటిలో కట్టటం ఎంతమాత్రం తగదనీగూడా షేక్‌కు సూచించినట్లు దేశీయాంగమంత్రి వెల్లడించారు. "ఇక్కడ అల్పసంఖ్యాకులను రక్షించటానికీ, అల్లర్లను నిస్తరించకుండా అరికట్టి మత వివాదాన్ని తొలగించటానికిమనము తాపత్రయపడుతున్నాము. పాకిస్తాన్‌లో కథ వేరు' అని తాను షేక్‌కు తెలిపి ఉన్నట్లు శ్రీ నందా చెప్పారు.

కాశ్మీర్ అభివృద్ధిని ప్రస్తావించి రష్ట్రీయొక్క మానవవనరుల కు 75 కోట్ల వ్యయంతో రూపొందించబడ్డదనీ అది లగాయితు తలసరి ఆదాయం బాగా హెచ్చిందనీ మంత్రి చెప్పారు.

అవిరోధత్వం, విద్యుచ్ఛక్తి, విద్య, వైద్య సదుపాయాల విషయంలో కాశ్మీర్ సాధించిన పురోభివృద్ధివిగూడా షేక్‌కు వివరించి ఉన్నానన్నారు

అల్ప సంఖ్యాకుల రక్షణకు, వారికి సమానత్వాన్ని సాధించటానికి తన జీవితాన్నిఅర్పించి సేవచేయటానికి తాను సిద్ధంగా ఉన్నట్లు షేక్‌కు స్పష్టంచేశారనగూడా శ్రీ నందా చెప్పారు.

పూంచ్‌లో ప్రేలుళ్లు

పవర్‌హౌస్‌కు నీటిసప్లయి విచ్ఛిత్తి: పాక్ గూండాల చర్య

జమ్మూ, ఏప్రిల్ 30 :

సరిహద్దు పట్టణమైన పూంచ్ పవర్ అవుసును నీటిని సరఫరా చేసే గొట్టపు మార్గంలో ఉదయం ఒకటిన్నర ప్రేలుడు సంభవించిన ఒక ప్రేలుడు ఫలితంగా విద్యుదమైపోయింది. ఇది పాకిస్తాన్ గూండాల పనిగా భావించబడుతున్నది. మొత్తంపవర్‌అవుసునే ధ్వంసం చేయాలని ఈ గుండాలు పథకపెట్టారని అయితే నీటిగొట్టం మాత్రమే నష్టమైపోయిందనీ అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

నిపుణులైన పనివారు అప్పుడే మరమ్మతు ప్రారంభించారనీ సాయంత్రానికి విద్యుత్ సప్లై పునరుద్ధరించ జరగలదనీ భావిస్తున్నారు.

పోలీస్ స్టేషన్ వద్ద ప్రేలుడు

నిన్న ఉదయం మెంధార్‌వద్ద పోలీస్ స్టేషన్ సమీపంలో సంభవించిన ఒక బాంబు ప్రేలుడులో పోలీస్ స్టేషన్ భవనం తలాలకు గాలు తలుపులు, కిటికీలు పగిలిపోయాయి. ఒక అనుమానుతుని ఇంటి మంచి కొన్ని ప్రేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకోవ బడ్డాయి.

న్యాసాలాండుకు స్వాతంత్ర్యం

బిల్లు ప్రకటన

లండన్, మే 1 : ప్రస్తుతం స్వయం పాలనంతో గ్రేట్ రష్టిర ప్రాంతంగా ఉన్న న్యాసాలాండుకు జూలై 6న స్వాతంత్ర్యం లభిస్తుంది. అప్పుడు న్యాసాలాండ్ 'మలావి' రాజ్యంగా అవతరిస్తుంది. ఇందుకు తగు ఏర్పాట్లు చేసే బిల్లును బ్రిటన్ నిన్న ప్రకటించింది.

ఔషధాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధన

సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ పరిశోధనశాలకు శంకుస్థాపన

హైదరాబాద్, మే 2 : హైదరాబాద్, ఋషికేశ్‌లో ఔషధ కర్మాగారాల నిర్మాణం, పింప్రీలో అభివృద్ధిపథకాల అమలు పూర్తి అయినప్పుడు ఔషధాల విషయంలో భారతదేశము స్వయంసమృద్ధము కాగలదని పెట్రోలియం కెమికల్స్ మంత్రిత్వములో సహాయ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు ఇక్కడ చెప్పారు.

రు 20 కోట్లు ఖర్చుతో నిర్మిస్తున్న ఔషధ కర్మాగారములతాలూకు పరిశోధనశాల, పయిలట్ కర్మాగార విభాగములకు శ్రీ అలగేశన్ శంకుస్థాపనచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పుత్రవానికి అధ్యక్షతవహించారు.

"1966 లో హైదరాబాద్, ఋషికేశ్ ప్రాజెక్టులలోను, వచ్చేసంవత్సరము మద్రాసులోని సర్జికల్ పరికరాల ఫాక్టరీలోను, ప్రయోగశాలలు పుట్టి ప్రారంభమైనప్పుడు ఔషధాలు, పరికరాల పుత్పత్తి విషయంలో భారతదేశ స్వావలంబనము వెలవెరుతుంది. 1948 నుండి ఔషధాల పుత్పత్తి రు 11 కోట్లనుండి 100 కోట్లకు పెరిగింది. రష్యా సహకారముతో హైదరాబాద్‌లో విద్యుజ్జీకరణ కర్మాగారములో రు 8 కోట్ల విలువగల ఔషధాలు తయారు అవుతాయి" అని కేంద్ర సహాయమంత్రి శ్రీ అలగేశన్ చెప్పారు.

నాగార్జున సాగర్ వద్ద కాందిశీకుల పునరావాసం

200 కుటుంబాలు రాక

హైదరాబాద్, మే 2. తూర్పు పాకిస్తాన్ నుండి 200 కాందిశీక కుటుంబాలు ఏప్రిల్ 28 వ తేదీన నాగార్జున సాగర్‌కు చేరాయి. ప్రధాన ఇంజినీరు శ్రీ ఎ. రంగనాథస్వామి, సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ పి. బాబ్ బారయిన వారికి స్వాగతము చెప్పారు. 11 13 మంది శిశువులగల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి ఇల్లు ఖరీదు, ఆహారము సరఫరా చేస్తున్నారు వీరు పునరావాసానికి కేటాయించిన నీరు, దీపాలు సరఫరా చేస్తున్నారు. ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తున్నారు. మే 6 వ తేదీన మరో 275 కుటుంబాలవారు రానున్నారు.

మలేషియాలో కొత్త మంత్రివర్గం ఏర్పాటు

అంతా పూర్వపువారే

కౌలాలంపూర్, మే 2 :—మలేషియా కొత్త మంత్రివర్గం నేడు రాజప్రసాదంలో ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసింది. ఇందులో 15 మంది మంత్రులు వున్నారు. దాదాపు అంతా పాత వారే. శాఖలలో స్వల్పం కొన్ని మార్పులు జరిగాయి.

ఇండోనీషియావల్ల ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు తమ కొత్త మంత్రివర్గం సమర్థమైన పథకాలను తయారు చేస్తుందని ప్రధాని శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ అన్నారు.

దేశంయొక్క ఆత్మరక్షణశక్తిని ఇనుమడింపచేయటమే కొత్త మంత్రివర్గం కర్తవ్యం అన్నారు.

మలేషియాపై కన్నుకట్టిన తన వాలంటీర్ బలానికి "కార్యాచరణోత్సర్గ" ను జారీ చేస్తానంటూ ఇండోనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో బెదిరిస్తున్నారు. దీన్నిగూర్చి వ్యాఖ్యానిస్తూ శ్రీ సుకర్నో బెదిరింపువల్ల ఇప్పుడు ఆయనదాకాంక్షి పరిస్థితి ఇంకా అధ్వాన్నం కాదు. తన దేశాన్ని యుద్ధంలోకి దింపే ముందు శ్రీ సుకర్నో ఒకసారి కాదు, రెండుసార్లు ఆలోచించుకొని మరీ దింపవనీ పుంటుంది. యుద్ధం అంటూ ప్రకటించడానికి పోయినా, అది యుద్ధమే అవుతుంది' అన్నారు.

అంచనాల సంఘం సమావేశం

హైదరాబాద్, మే 2: అంచనాలసంఘం (1964-65) ఏప్రిల్ 23 న సమావేశమై ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు విద్యుచ్ఛక్తి వ్యయాలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలను పరిశీలించాలని నిశ్చయించారు. ఇందుకోసము అంచనాల సంఘం మే 12, 13 తేదీలలో శాసనసభా భవనాల్లోని కమిటీ హాలులో సమావేశమవుతుంది.

హాలెండ్ రాకుమారి బెరెని, బోర్జన్‌వంశానికి చెందిన రాకుమారుడు కార్లస్ హ్యూగో ఏప్రిల్ 29 న వివాహంచేసుకున్న తరువాత పోప్ పాల్–VI ను దర్శించారు. రాకుమారి 1,75,000 పౌండ్లు ఖరీదుచేసే వజ్రపు టిరీటాన్ని ధరించారు.

1963-64 లో ఎగుమతులు

క్రితం ఏడాదికంటే 81 కోట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, మే 1 : 1963—64 సంవత్సరంలో భారతదేశం ఎగుమతులు ఒక కొత్త స్థాయికి చేరాయి. మొత్తం 795 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు జరిగాయి. ఇది ఆ క్రితం ఏడాది కంటే 81 కోట్లు ఎక్కువ.

ఈ పెరుగుదలలో ముఖ్యాంశం సన్నపుల సంఖ్య, అని వెల్లడిచేశాయి సంఖ్య పెరగటం.

రైలుపంతెనతోపాటు గోదావరినదిపై రోడ్డు వంతెననిర్మాణానికి...

కేంద్రప్రభుత్వంపై ఒత్తిడితేవాలని పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ తీర్మానం

ఏలూరు, మే 2:

రాజమండ్రివద్ద గోదావరిపై రైల్వేవంతెనతోపాటు రహదారీవంతెనకూడా కలిపి నిర్మింపవలసిందిగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితేవలసినదనీ వారి నిందులకు ఒప్పించుటకుఅన్న ప్రయత్నములూ చేయవలసినదనీ, మొన్న మధ్యాహ్నం జరిగిన పశ్చిమగోదావరిజిల్లా పరిషత్తు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినది.

తవరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు సమావేశానికి అధ్యక్షత వహించారు. చేబ్రోలు వద్ద మద్రాసు—కలకత్తా రైలు మార్గంలో 522/9—522/10 కిలోమీటర్ల మధ్య శివలే క్రాసింగ్ గేటు నిర్మింపవలసినదిగా రైల్వే శాఖవారిని కోరుతూ తీర్మానించడమైనది.

రాజమండ్రి బెల్లంపర్తక సంఘం తీర్మానం

రాజమండ్రి, మే 2 : రాజమండ్రి బెల్లం పర్తక సంఘం సభ్యులు, తమ సంఘం వార్షికోత్సవ సందర్భంగా ఇటీవల సమావేశమై క్రింది విధంగా తీర్మానించారు.

రాజమండ్రివద్ద గోదావరిపై రైలు బ్రిడ్జితో రోడ్ బ్రిడ్జి కూడా వేయవలసిన అవసరమని ప్రభుత్వానికి గుర్తించిన విషయమే. తూర్పు గోదావరిజిల్లా బెల్లం పంటకు ప్రముఖస్థానం వహించియున్నది. ఈ పంటలో అధికభాగము: లుత్తర ప్రాంతములకు ఎగుమతి అవలసి యున్నది. అందుకు ఈ రోడ్ బ్రిడ్జి ఎంతైనా అవసరమై యున్నది. ఇతర వ్యాపారములకున్ను, రహదారులకున్నుకూడ బహుళప్రయోజనకరిగా యుండును. ఇట్టి బహుళప్రయోజకరమైన ఈ రైలు — రోడ్ బ్రిడ్జి నిర్మాణమునకు కేంద్ర ప్రభుత్వ అర్థికశాఖవారు తగు సహాయముచేసి యీ రైలు—రోడ్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమమును తప్పక పూర్తిచేయవలసినదిగా కోరున్నాము."

న్యాయవాదుల సంఘం తీర్మానం

రాజమండ్రి న్యాయవాదుల సంఘ సమావేశం ఏకగ్రీవంగా క్రింది విధంగా తీర్మానించినది.

"రాజమండ్రివద్ద గోదావరిపై రైలు వంతెనతోపాటు రోడ్డు వంతెన నిర్మాణానికి ఆర్థిక కారణాలపై కేంద్రం యిటీవల వ్యతిరేకించిన దృష్ట్యా మా సంఘం యిలా అభిప్రాయ పడుతున్నది. రోడ్డు వంతెనను ఉపయోగించుకునే పాటారుబండ్లపై 'టోల్' విధింపు వల్ల, సాలీనా దాదాపు రు. 15—20 లక్షలు ఆదాయము వస్తుంది. రైలు వంతెనే రైలు—రోడ్డు వంతెనగా నిర్మించేందుకయ్యే అదనపు ఖర్చును తిరిగి చెల్లించడానికి 'టోల్' క్రింద వస్తే ఆదాయము: చాలినంతగా ఉంటుంది."

4 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో కొత్తగూడెం, కొవ్వూరులను కలుపుతూ కొత్త రైలుమార్గాన్ని వేయవచ్చునని, ఈ కొత్త రైలుమార్గము ఖనిజసంపదగల ప్రాంతాన్ని నిశాఖపట్నం రేవుకు కలుపుతుందనీ, తద్వారా ఖనిజోత్పత్తికి తోడ్పడుతుందనీ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ న్యాయవాదుల సంఘ సమావేశం మరొక తీర్మానం చేసింది. (వ్య. వి)

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి

జూన్ 7 న సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, మే 2: భారతకమ్యూనిస్టు పార్టీ జాతీయమండలి జూన్ 7 నుంచి పదిరోజులపాటు సమావేశం అవుతుంది.

పార్టీ కేంద్ర కార్యవర్గం 5,6 తేదీలలో సమావేశం అవుతున్నది.

సమావేశం ఎక్కడ జరిగేదీ యింకా నిశ్చయంకాలేదు. అయితే అది ఢిల్లీలోమాత్రం జరుగకపోవచ్చు.

సెప్టెంబర్‌లో మహారాష్ట్రలో జరుగనున్న పార్టీ సప్తమ మహాసభకుకాంగ్రెస్–సమర్పించవలసిన పత్రాలను మండలి ఖరారుచేయవలసి ఉంది.

సిద్ధాంతవిషయాలు, పార్టీ కార్యక్రమాలను గురించిన ముసాయిదా నివేదికలను ముసాయిదాసంఘం సిద్ధంచేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ ఎస్. ఏ. డాంగే రిపోర్టును నాయకత్వాన్ని ప్రతిఘటించవలసినదిగా పార్టీసభ్యులకు 'వామపక్షవర్గం'వారు జారీచేసిన విజ్ఞప్తి మూలంగా నిర్పడిన పరిస్థితినిగూడా మండలి సమీక్షించింది.

క్రియుతులు సుందరయ్య, ఏ. కె. గోపాలన్ నంబూద్రిపాద్ వంటి నాయకుల నిర్మమనం వల్ల పార్టీ బలహీనమైనదనీ పాటుదని శ్రీ డాంగే అనుయాయుల్లో కొందరు గుర్తిస్తున్నారు. ఉభయవర్గాలు సన్నిహితం కావటం సాధ్యమేనని అయితేపార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి మాత్రంకాదనీ వారు భావిస్తున్నారు.

మందుల ధరల తగ్గింపు

ప్రభుత్వం ఆలోచన

హైదరాబాదు, మే 2: పింప్రీలో తయారుఅయ్యే యాంటీబయోటిక్సు (క్రిమి సంహారక ఔషధాలు) ధరలను తగ్గించేవిషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ సహాయమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ తెలియజేశారు.

పి. ఎస్. పి. సోషలిస్టు పార్టీల విలీనసమస్య

7, 8 తేదీలలో చర్చలు

న్యూఢిల్లీ, మే 2. ప్రజాసోషలిస్టు పార్టీ సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గాలు నిర్ణయించిన సంప్రతింపుల సంఘాలు ఉభయపార్టీల విలీనానికి సంబంధించిన వివరాలను క్రోడీకరించేయటానికి మే 7, 8 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశకమవుతాయి.

ఈ చర్చలలో రైతులు, కార్మికుల పార్టీలు, రివలూషనరీ సోషలిస్టుపార్టీ ప్రతినిధులు కూడా పాల్గొనవచ్చును.

'ప్రజల అనురాగమే రక్షణ కవచం'

మైసూరు ప్రజలకు ఒడియార్ వీడ్కోలు

4 న మద్రాస్ గవర్నర్ పదవిస్వీకారం

మైసూరు, మే 2:

మద్రాసు గవర్నరుగా పదవీస్వీకారం చేయనున్న శ్రీ జయచామరాజఒడియార్ మైసూరు ప్రజలకు తమ యందుకల ప్రేమానురాగాలకు కృతజ్ఞత తెల్పారు. ఆ ప్రేమానురాగాలే తమకు 'రక్షాకవచ'మని, తాము ప్రజలకొరకు ఏ శాస్త్ర సాధించినా దానిని సాధించటానికి ఈ రక్షాకవచమే సాయపడిందని ఆయన చెప్పారు. ప్రజల అదరాభిమానాలు ఇంతకన్నా పెద్దపనులు, గొప్ప పనులు చేయటానికి తమకు ఉత్సాహాన్ని యిచ్చాయని ఆయన తెల్పారు.

రేపు ఆయన మద్రాసు వెళ్లనున్నారు ఆ సందర్భంలో ఆయన పత్రికాగోష్ఠి నిర్వహించారు. భారత వార్తాపత్రికలు, జర్నలిస్టులు నిష్పాక్షికంగా వార్తలను నివేదిస్తున్నందుకు ఆయన అభినందించారు. భారత వార్తాపత్రికలయొక్క ప్రమాణం అద్వితీయమైనదని ఆయన ప్రశంసించారు. భారత్‌లోను జర్నలిజం సాధించిన అభివృద్ధిపట్ల ఆయన సంతోషాన్ని వెలిబుచ్చారు.

పాలనావ్యవస్థకు విషయాలను తెలియచేయటానికి దేశభాషా పత్రికలు అవసరమని, అయితే మనదేశంలో కొద్ది ఇంగ్లీషు పత్రికలుకూడా అవసరమేనని ఆయన అన్నారు. ఇంగ్లీషు అంతర్జాతీయభాష కాబట్టి ప్రపంచ వ్యవహారాలు, అంతర్జాతీయ పరిస్థితికి సంబంధించిన వార్తలను తొందరగా తెలియచేస్తే సాధనంగా ఇంగ్లీషు ఉపయోగపడుతుందని ఆయనతెల్పారు.

మైసూరును విడిచిపెట్టి వెళ్తున్నందుకు ఆయన మనోభావాలు ఏవిధంగా ఉన్నాయో ఒకరు తెలుసుకొనగోరారు.

శ్రీ ఒడియార్ జవాబిస్తూ, తమలో ఎటువంటి సంచలనం లేకపోతే తమలో మానవత్వమే లేదనుకోవాలని, తమజీవితం మైసూరులో గడిచిందనీ అల్లుకున్నదనీ, మైసూరును విడిచిపెట్టడానికి వ్యాకుల పడుతున్నామని చెప్పారు. అయితే తాము మైసూరుకు దూరంగా ఉండబోమని, మైసూరు, మద్రాసు రష్ట్రీయ సన్నిహిత సంబంధాలు ఉంటున్నాయని ఆయన తెల్పారు.

కొంతమంది ప్రజలు ఆయనను మైసూరులోనే ఉండటానికి చేస్తున్న ప్రయత్నాలను గురించి ప్రస్తావించగా ఆయన 'మనం రాజ్యాంగాన్ని గౌరవించటం నేర్చుకోవాలి' అన్నారు.

మైసూరు ప్రజలు సుఖసౌభాగ్యాలతో తులతూగాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

మైసూరులోని దసరాఉత్సవాల భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించగా ఆయన మత సంబంధమైన ఉత్సవాలన్నీ యథావిధిగా జరుపబడతాయని, మిగతా ఉత్సవాల విషయంలో ఏం జరుగుందో వేచి చూడాలని ఆయన చెప్పారు

నేటి సాయంత్రం ఆయనను అనేకులు కలుసుకుని వీడ్కోలు చెప్పారు.

వంద కంఠాలలో ఒంటరి కంఠం

ధార్వాడ్, మే 2 : ధార్వాడ్‌లో జరిగిన కర్ణాటక హిందీ ప్రచారసభ రజతోత్సవాలకు శ్రీ రాజగోపాలాచారి ఒక సందేశాన్ని పంపారు. అందులో ఆయన "హిందీని అధికారభాష చేయడం ఇష్టంలేదు" అనివన్నారు. అయితే ఈ సభలకు ఇంకా ఎక్కువ సందేశాలు వచ్చాయి. రష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, శ్రీ అశోక మెహతా, డా॥ లోహియా—ఇట్లా ఎన్నో వందలమంది సందేశాలు పంపారు. ఆ అందరు హిందీ కావాలన్నారు. ఇన్ని కంఠాలలో రాజాజీ కంఠం ఒంటరిదై పోయింది.

ఈ సభలు నిన్న ప్రారంభమైనాయి. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప వీటికి ప్రారంభోత్సవంచేశారు.

న్యూయార్కులో సి. ఎస్. ఝా

ఐక్యరాజ్యసమితి, మే 1: కాశ్మీర్‌సమస్యపై వచ్చేవారం భద్రతా మండలిలో జరిగే చర్చలలో పాల్గొనేందుకు గాను భారత కౌన్సిల్ట్రు వ్యవహారాల కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝాను న్యూయార్కు చేరుకున్నారు.

మండలిలో ఈ చర్చ మంగళవారం నాడు ప్రారంభమవుతుంది. ఇందులో శ్రీ చాగ్లాకు శ్రీ ఝా సహాయకులుగా ఉంటారు.

సమితిలో భారత శాశ్వత ప్రతినిధి అయిన శ్రీ చక్రవర్తి సుబ్రేగా ఉన్నారు. అందువల్ల ఆయన కోలుకునే దాకా శ్రీ ఝా సమితిలో ఉంటారని తెలుస్తున్నది.

గత ఆదివారం నాడు శ్రీ చక్రవర్తికి స్వల్ప గుండెపోటు వచ్చింది. డాక్టర్లు ఆయన్ను ఆరువారాలు విశ్రాంతి తీసుకోవలసిందిగా కోరారు. ఈ ఆరు వారాలు ఆయన ఆస్పత్రిలో ఉంటారు.

పోలీసుకుక్క 'జిక్కీ' ప్రదర్శనం

రాజమండ్రి, మే 1 : గత సోమవారం సాయంత్రం ఇక్కడి పోలీసు విన్యాస మైదానంలో పోలీసు కుక్క 'జిక్కీ' ప్రదర్శనం జరిగినది. స్థానిక పోలీసు డివ్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి.సత్యనారాయణ అక్కడ చేరిన పౌరులకు తదితర పెద్దలకు స్వాగతం చెపారు. నేర పరిశోధనలో 'జిక్కీ' ఎంత నేర్పరితనంగా వ్యవహరిస్తుందో చూపించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం.నరహరిరాజు 'ప్రదర్శనను' వివరించారు. తన తండ్రి స్వర్గీయ శేషావతారం పేరిట శ్రీ జావూడి వేంకటేశ్వరరావు బహూకరించిన రజత పాత్రను జిల్లా జడ్జి సతి శ్రీమతి నక్కుబాయి ప్రధానం చేశారు. రజత పాత్రను సబ్—ఇన్‌స్పెక్టరు శ్రీ కృష్ణారావు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా జడ్జి శ్రీ బి.ఎస్.రామమోహనరావు అధ్యక్షత వహించారు. (వ్య. వి)

సోవన్నఫౌమా ప్రభుత్వానికి బ్రిటన్ రష్యాల మద్దతు

లండన్, మే 2 :—

లావోస్‌పై జనీవా ఒప్పందాన్నీ, దాని సనుసరించి నెలకొన్న సోవన్నఫౌమా ప్రభుత్వాన్నే తాము పూర్తిగా బలపరుస్తామని బ్రిటన్ రష్యా నేడు సమష్టిగా ప్రకటించాయి.

జనీవా సమావేశ సభాధ్యక్షులైన ఈ ఈ రెండు దేశాలూ శ్రీ పాథెట్ లావోను ఏకగ్రీవంగా ఎన్నుకోవటంలో కీలకపాత్ర వహించిన దేశాభివృద్ధికై కృషి చేయనున్నట్లు ఆయనను కోరాయి.

ఈ సందేశం లావోస్‌లోని ఇతర రాజకీయ పార్టీలకు పంపుతూ సా. 1962 జనీవా సమావేశంలో పాల్గొన్న ఇతర దేశాలు కూడా పనిచేయవలసిన దిగా కోరున్నాయి.

సౌఫన్నవాంగ్ బెదరింపు

వియంతియేన్, ఏప్రిల్ 30 : మితవాది పక్షాన సంఘంతో ప్రధాని శ్రీ ఫౌమా కలసి పనిచేస్తూ ఉండే పక్షంలో, మే, 9 నుంచి రాజ సైనిక చర్యలను ప్రారంభించనలసి వస్తుందని బ్రిగేడ్ లావో నాయకుడు శ్రీ సౌఫన్నవాంగ్ ఒక హెచ్చరిక చేశారు.

అయితే మే రోజు తనతో మంతనాలకు భాగస్వామ్యం రావలసిందిగా ఆయన శ్రీ ఫౌమాకు అప్పగించి పంపించారు. శ్రీ ఫౌమా అందుకు అంగీకరించారు.

దేశంలో శాంతి కోసం, సామరస్యం కోసం తాను తన కృషిని కొనసాగించి విశ్వసించుచున్నానని, ఈ తన ప్రయత్నాన్ని పెంచాలని నాయకులు ఇరువురూ సూచించి ఉన్నారని శ్రీ ఫౌమా ఒక ప్రకటన చేశారు. దేశంలో శాంతిస్థాపన బలపరచవలసిందిగా ఆయన పక్షాలవారికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వార్తలు

పశ్చిమ గోదావరిజిల్లా జర్నలిస్టుల సభ

(స్వకీయ విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 30 : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వార్తలను పత్రికలకు అందజేయడంలోను, గ్రామాల పరిస్థితులను ప్రజలదృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావడంలోను జిల్లాలోని పత్రికా విలేకరులు ప్రముఖ పాత్రలను నిర్వహిస్తున్నారని ఇక్కడ జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో పెక్కుమంది వక్తలు నొక్కివక్కాణించారు.

సభకు అధ్యక్షత వహించిన ఆకులభారత జర్నలిస్టుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.సీనాథ్ సుందరం పత్రికలు గ్రామీణ వార్తలకు అధిక ప్రాముఖ్యతను ఇవ్వవలసిన అవసరం కలదన్నారు.

జిల్లా సహకార బ్యాంకు హాలులో జరిగిన ఈ సభకు జిల్లాలోని పత్రికా విలేకరులు, ప్రముఖులు అనేకమంది హాజరయ్యారు. ప్రథమంలో అప్పాజీ సంఘం అధ్యక్షులు శ్రీ వోరి రామశర్మ అందరికీ స్వాగతం చెప్పారు. రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ పి.సి.చంద్రశేఖర్ శ్రీ మీనాక్షి సుందరరావు, శ్రీ టి. నాగేశ్వరరావు సభికులకు పరిచయం చేశారు. రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు వర్కింగ్ జర్నలిస్టులసమస్యలను గురించి వివరించారు. రాష్ట్ర సంఘంలో ఉన్న 300 మంది సభ్యులలో విలేకరులు అధికంగా ఉన్నారన్నారు. శ్రీ చంద్రశేఖర్ రాష్ట్ర సంఘం కృషినివివరించారు. శ్రీ పి.వి. రత్నం వందనసమర్పణ చేశారు.

శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన పశ్చిమ సమావేశంలో శ్రీ యర్రమిల్లి సూర్యనారాయణ కార్యదర్శి నివేదిక సమర్పించారు. కొత్త సంవత్సరానికి కార్యవర్గంగా క్రియాశీలకులు శ్రీ కె.సుబ్బారావు (అధ్యక్షులు) శ్రీ యర్రమిల్లి సూర్యనారాయణ(ఉపాధ్యక్షులు) కె.ఎల్.కృష్ణ కార్యదర్శి, ఎ.సూర్యనారాయణ ఎం.లక్ష్మణదాసు (సభ్యులు).

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం

జందరు, ఏప్రిల్ 22 : కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ బండి అప్పయ్యగారు కింది సభ్యులతో జిల్లా సంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా కిందివారిని నియమించారు. ఇంకా మిగిలిన కాలీలు తరువాత భర్తీ చేయుంచబడుతాయని కూడా చెప్పారు.

సర్వశ్రీ తుమ్మల వెంకట కృష్ణారావు, ఎ (ఎం. ఎల్. ఏ.) వేముల కూర్మయ్య (ఉపాధ్యక్షులు), కొండపల్లి కృష్ణారెడ్డి, ఆలపాటి లక్ష్మయ్య (కార్యదర్శులు) సామినేని పత్తనాథం (కోశాధికారి) సభ్యులుగా కమ్మాంబ అప్పారావు (యం.ఎల్. ఎ.) కాకాని వెంకటరత్నం (యం.ఎల్. ఎ.) పిన్నింటి కమిదేశ్వరరావు (ఎం. ఎల్. ఏ. పుండరి వెంకటకృష్ణారావు, వింతా మల్లికార్జునరెడ్డి, మొక్కపాటి వెంకటేశ్వరరావు, కటారు సత్యనారాయణరావు, గొట్టిపాటి రాఘవేంద్రరావు, పద్మాని రమణయ్య, కోతులూరి రాఘవయ్య, అట్లూరి బాలిరెడ్డి, శ్రీమతి పల్లభనేని కమలకుమారి (యం. ఎల్. సి.)

కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వార్షిక సమావేశం

రాజమండ్రి, ఏప్రిల్ 5 : రాజమండ్రి పట్టణంలోని అర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 45 వ వార్షిక సర్వ సభ్య సమావేశం గత ఆదివారం సంస్థ భవనంలో శ్రీ ఆదుర్తి రాజారావు అధ్యక్షతను జరిగింది.

పరిపాలనా వివేక ఆదాయ వ్యయాల వివేదిక ఆడిట్ రిపోర్టు డైరెక్టరు శ్రీ పాన్నిడ వెంకట సుబ్బారావు చదవగా ఆమోదింపబడినవి. 3254 మంది తరగతి 2785 బి తరగతి సభ్యులున్నట్లూ, రు. 152921 లు వాటా ధనమున్నట్లూ, రు. 14,96,523 లు డిపాజిట్లున్నవనీ, సంవత్సరంలో రు. 10½ లక్షలు అప్పు తీర్చబడినట్లూ వివరించారు. రిజర్వు నిధి రు. 70 వేలున్నట్లు తెల్పబడింది. వచ్చిన నికర లాభంలో సిబ్బంది కి రెండు నెలల జీతం బోనసుగా సంబంధారు చేశారు.

ఎదవ నిరమణ సమ్మా పున్న నిధిలో శ్రీ ఆదుర్తి రాజారావు నిరక్షరసంగా తలగి ఎన్నికైనారు. రెండవ స్థానానికి శ్రీ ఇమంది లక్ష్మణరావు అత్యధిక వోట్లతో ఎన్నికైనారు. (స్వ. వి.)

హేలాపుర సంస్కృత పాఠశాల వార్షికోత్సవం

ఏలూరు, ఏప్రిల్ 29 : హేలాపుర సంస్కృత పాఠశాల 22 వ వార్షికోత్సవం గత సోమవారం, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన జరుపబడింది. శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచేత ఆదిగణపతి పూజ జరిగింది. సర్వశ్రీ అత్తిలి సత్యనారాయణశాస్త్రి, మంత్రవి లక్ష్మణదాస్, శ్రీమతి పేరయ్యశాస్త్రి, కొమ్ము వెంకన్నశాస్త్రిగార్లు ఉపన్యసించారు. శ్రీ భాగవతులశర్మ (కార్యదర్శి) నివేదికను సమర్పించారు. శ్రీ పోరాణంజయ్య రామయ్య వందనసమర్పణచేశారు. (స్వ.వి.)

సూజివీడులో సీతారామ కళ్యాణోత్సవాలు

సూజివీడు, ఏప్రిల్ 27 : ఇక్కడి సీతారామ పంచాయతన శ్రీ సూరి సీతారామాంజనేయులవారి 50వ వార్షిక శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవములు శాస్త్రోక్తముగ, వైభవముగా జరుగుచున్నవి. సంతోషకరమైన విషయమేమనగా ఈ సంవత్సరం సోలిపేట రామలింగారెడ్డి మంత్రి అధ్యక్షతన జరుగనున్నది.

చింతలపాలెం పంచాయతీబోర్డు

కార్యాలయభవన ప్రారంభోత్సవం

విశాఖపట్నం, మే 1 : చింతలపాలెం పంచాయతీబోర్డు కార్యాలయ భవనమునకు గత ఆదివారం విశాఖజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రాజాసాగి సీతారామరాజు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు పి.యు.సి.యేట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ మామిడి సూర్యనారాయణ పాత్రుడు అధ్యక్షత వహించారు. శ్రీ చాగంటి అప్పయ్య పంతులు మాట్లాడుతూ ప్రతి మూడేండ్లు పోకమారు విశాఖజిల్లాలో క్షామం రావటం జరుగుతోందన్నారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు తగు శ్రద్ధతీసుకుని రంపచోడవరం ఆసరాక్టు కట్టించి కార్యక్రమాన్ని అమలుజరిపితే ప్రజలు ధన్యులవుతారన్నారు. జిల్లాపరిషత్ పరిపాలన ప్రజలకు సర్వవిధాలా తోడ్పడుతున్నదన్నారు.

శ్రీ రాజాసాగి సీతారామరాజు మాట్లాడుతూ, శుష్క వాగ్దానాలవల్ల ప్రయోజనము లేదన్నారు. విశాఖజిల్లాలో స్పెషల్ ఇరిగేషన్‌కు ఇంకా ఉన్ను పన్తుందన్నారు.

ఉట్లమ పంచాయితీగా చింతలపాలెం పంచాయతీ అర్హించుకున్న జనాభా మొత్తం రు 100 లను జిల్లాపరిషత్ కార్యదర్శి సభాధ్యక్షునికి అందజేశారు.

అంతకుముందు తుంపాల పంచాయితీ నిర్మించిన సిమెంటు రోడ్డును శ్రీ రాజాసాగి సీతారామరాజు ప్రారంభోత్సవం చేశారు. (స్వ.వి.)

విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం వార్షికోత్సవం

చిత్తూరు, ఏప్రిల్ 29 : చిత్తూరుజిల్లా విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం నాల్గవ వార్షికోత్సవం ఇటీవల యిక్కడ జరిగింది. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో కార్యదర్శి శ్రీ ఎ.వెంకటేశం యాజమాన్యముగ సభ జరిగినది. పలువురు సభ్యులు తమ కష్టనష్టాలను గూర్చి చర్చించి, ఎస్.జి.పి.లకు వలెనే తమకుకూడా వేతనాలు, కరువుభత్యం యివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయాలని తీర్మానాలు చేశారు.

శ్రీ వెంకటేశం అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు ఎస్.వి.చంగిలాయ నాయుడు, టి.బాలకృష్ణన్, సి.డి. నాయుడు, సి.కె.నారాయణరెడ్డి తదితరులు మాట్లాడారు. (స్వ.వి.)

గిద్దలూరు పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం

కర్నూలు, ఏప్రిల్ 13 : కోవెలకుంట్ల తాలూకా గిద్దలూరు పంచాయతీ భవనము జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పుదూరు సుబ్బారెడ్డి ప్రారంభోత్సవము చేశారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి కమ్మరి ఈశ్వరయ్య పబ్లిక్ మందిరమునను, పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండ్యాల వెంకట సుబ్బయ్య మాతా శిశు సంరక్షణ కేంద్ర భవన శంఖుస్థాపనలు గావించారు. సభకు సంజామల సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్. వోబులరెడ్డి, ఎం. జలరామిరెడ్డి, బి. రామకృష్ణారెడ్డి, బి. వి. నారాయణరెడ్డి మాట్లాడినారు.

శ్రీరామనవమి ఉత్సవాలు

రాజమండ్రి, ఏప్రిల్ 25 : శ్రీరామనవమి ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా శ్రీ పిఠాపురం పోలుసెట్ట బస్ స్టాండు, అర్యాపురం బస్‌స్టాండు జాంపేట కూడలి, సీతంపేట రామాలయం, మంగళవారపుపేట రామాలయం, రెడ్డిపేట (అర్యాపురం) రామాలయం (కిడ్డా సంఘం మాటువద్ద వాటర్ వర్క్సు)వద్ద జరుపబడినవి. వీరభద్రపురం—దానయాయపేట, కొత్తపేట, (శ్యామలాంబ గుడివద్ద) లోని వారధుపేట (మర్యాదారి అన్నపూర్ణ ధ్యుపార్కు వద్ద) ఇట్టుల వర్తక సంఘంవారిచే జరిపబడిన నాటకాలు, వినోదాలు, గాన సభలూ ముందిట్టివి ఏర్పాటుచేశారు. (స్వ. వి.)

సినిమా ఆపరేటర్ల పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, మే 1 : సినిమా ఆపరేటర్లకు సంబంధించిన ప్రభుత్వ పరీక్షా మండలి 1964 జనవరి 20 దరిమిలా విజయవాడలో నిర్వహించిన 8వ సెషన్ పరీక్షలో పాసయిన వారి నంబర్లు.

మొదటి తరగతి : 240.

పాసు : 4 నుంచి 6 8 10 17 19 20 22 నుంచి 25 29 31 నుంచి 33 35 37 38 42 44 47 నుంచి 52 55 నుంచి 58 67 70 72 73 75 76 79 80 85 98 106 నుంచి 08 13 16 21 24 26 33 35 44 45 48 53 54 59 నుంచి 63 65 66 69 71 72 75 80 82 నుంచి 86 88 89 91 92 94 95 97 99 200 02 నుంచి 06 08 10 11 13 నుంచి 17 19 20 31 నుంచి 33 36 37 41 నుంచి 47 49 52 60 నుంచి 64 67 నుంచి 71 74 75 78 నుంచి 80 83 86 90 నుంచి 92 95 98 300 నుంచి 03 05 07 11 నుంచి 14 16 18 నుంచి 20 22 23 29 నుంచి 31 34 36 46 52 నుంచి 54.

హైదరాబాద్, ఏప్రిల్ 30: సెంట్రల్ హాల్ ఎ. సి.హాలు, సమాచార మంత్రి శ్రీ రామ బ్రహ్మానందరెడ్డి ఉదయం రాజభవన్‌లో గవర్నరును కలుసుకున్నారు.

రాజమండ్రి కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్

రాజకుముదినీదేవిచే ప్రారంభోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 30: రాజమండ్రి కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్‌కు గత ఆదివారం మహారాణి రాజ్ ప్రమితి కుముదినీ దేవి (ఎం.ఎల్.ఏ.) ప్రారంభోత్సవం చేశారు.

1941 లో 25 మంది సభ్యులు, రు. 250 లు వాటా ధనంతో ప్రారంభించబడి, కేవలం 20 నేలు నాటా దనము, 1270 మంది సభ్యులు రు. 60 వేల విలువ చేసే స్వంత భవనమూ గల 'అర్యాపురం కో—ఆపరేటివ్ స్టోర్సు'— భారత ప్రభుత్వవినియోగదార్ల సహకార విక్రయ సంస్థల సభకంక్రింద 'రాజమండ్రి కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్'గా రూపొందినది.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు. సెంట్రల్ బ్యాంకు శ్రీ డి.వి.ఎస్ రాజు రాష్ట్ర సహకార బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ సెట్టి (హైదరాబాద్) శ్రీ బిక్కిన వెంకటరత్నం ప్రభృతులు పంపిన శుభాశీస్సులను శ్రీ ఇంగువ రామకృష్ణయ్య చదివారు. అంతకు ముందు సంస్థ అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు బాబీరాజు స్వాగతం చెబుతూ ప్రభుత్వము: విధానాలను రూపొందించి నిత్యం చదానికిముందు సహకార సంస్థలను సంప్రదించాలని సూచించారు.

శ్రీమతి కుముదినీ దేవి ప్రారంభోపన్యాసమిస్తూ, జీవితావసర వస్తువుల కొరతను లోగరాగా తీసుకొని సరుకులు దాచటి బ్లాక్ మార్కెటింగు, లేదా కల్తీ చేయడం మహా పాపమన్నారు. ఇలాంటి చెడుగులను ఎదుర్కొడానికి ప్రజలు సహకార సంస్థల్ప్రోత్సహించడం ఒక సూత్రమన్నారు.

శ్రీ తోట రామస్వామి అధ్యక్షోపన్యాసమిస్తూ ఇలా అన్నారు: "రెండవ ప్రపంచయుద్ధకాలంలో పుట్టిన కో—ఆపరేటివ్ స్టోర్సు లక్ష్యంలో ఈ రోజుల అర్యాపురం స్టోర్సు, తుని స్టోర్సు ఇట్టుకే నిలచి ఉంటే తృప్తిగా పని చేస్తున్నాయి. అందుకు కారణం ఆ సంస్థల అధ్యక్షులుగాఉన్న శ్రీ వాడ్రేవు బాబీరాజు శ్రీ అవసరాల జగన్నాథరావు గార్ల దీక్షాబద్ధమైన అసక్తియే.. మిగిలినవన్నీ వ్యాపారానికి సరియైన అజమాయిషీ లేకపోవడం వల్ల ప్రమాదం సదా దృష్టిలో ఉంచుకొని పాలక మండలి ప్రవర్తించాలి."

సరస ధరలకు నిత్యవసరాల వర్తకులకు సాధారణ వినియోగపు వస్తువులు అందుబాటులో ఉండడానికి ఈ సంస్థ సదా కృషి చేయడానికి, ఉత్పత్తి దారులనుంచి నేరుగా వస్తువులకు అందేటట్టు యంత్రాంగం చాల అవసరమని ఉండాలి. ప్రస్తుత మార్కెటింగు పాస్పోర్టులు అ పనిచేసి, విక్రయ సంస్థలకులంకుదంగా పని చేయాలి. పైన చెప్పినట్టు మార్కెటింగు పాస్పోర్టులు కొనగోలు సంస్థలుగా వ్యవహరిస్తే ఆ పని జరుగుతుందని, మన రాష్ట్రంలో బియ్యం ప్రజలకు అందుబాటులో సన్నలు చేయటానికే గాక, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం కూడ సహకార సంస్థలద్వారా విజయవంతంగా జరిగిందనుచు. మిల్లర్లు చెదరింపులకు భయపడనక్కరలేదు.

"సెంట్రల్ జైలు కొనగోలు ఈ స్టోర్సు ద్వారా జరిపించే ఏర్పాటును పునరుద్ధరిస్తూ ప్రభుత్వం వారు వెంటనే ఉత్తర్వులు చేస్తారని నా విశ్వాసం. శాసన సభ్యులీ విషయంలో తగిన అవసరమైన ఆసక్తి తీసుకొని, కృషి చేయాలి.

పాలక వర్గమూ—సిబ్బందీ ప్రతిపక్కరూ స్వచ్ఛమైన సిబాయిలతో వ్యవహరిస్తే తప్ప ఏ సహకార సంస్థ అందులో విక్రయ సంస్థ చిరకాలం నిలవలేదన్నారు.

"సహకార శాఖ ఉద్యోగులు తప్పనిసరి కుండా సలహా ఇచ్చి స్నేహితులుగా సలహాదార్లుగా వ్యవహరించవలసిన ఉద్యోగులు—తప్పు జరగనిచ్చిదాని పై రాద్దాంతాలు చేయడం మానుకోవాలి"

శాసన సభ్యులు, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ కార్యదర్శి అయిన శ్రీ పద్మ వెంకటరావు కూడ తమ ప్రసంగంలో ఆదారాలు సహకార సంస్థలలో అధికంగా పెత్తందారీ చేయాలనుకునే వసులవల్ల అనధికార పాలక వర్గం క్రమంగా వ్యాపారం జరిగినూ ఉన్న సంస్థలు దెబ్బ తింటున్నవన్నారు. శ్రీ మారిస నరసన్న మాట్లాడుతూ ఈ సంస్థలు సహకార శాఖనుంచి మాత్రమే కార్యదర్శిని తెచ్చుకోవడాన్ని సలహాలు ఇచ్చారు. శ్రీ చిత్రప్ప సుబ్బారావు, శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి (న్యాయవాద సంఘ కార్యదర్శి) శ్రీ బి.ఎస్. బాలాజీదాస్ (పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు) పై ఎక్కలతో నిరీక్షణమిస్తూ ప్రసంగించారు.

సంస్థ పాలక మండలి సభ్యులు శ్రీ మంచిరాజు చంద్రశేఖరం వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

రాజ్యాంగంక్రింద ఉద్యోగి బర్తరపు

హైదరాబాద్, ఏప్రిల్ 30: సెల్వారు జిల్లా కావలిలో సెంట్రల్ సర్వే ఆఫీసులో పని చేసిన శ్రీ జలాలుద్దీన్‌ను రాజ్యాంగము 10 వ మాత్రము క్రింద ఉద్యోగమునుండి బర్తరపు చేయాలని ఉత్తర్వు చేశారు.

కిరుబురు ఇనుపగనులనుండి జపానుకు ముడిఇనుము విశాఖపట్నంరేవుద్వారా ఎగుమతి మొదలయింది. 1958 లో జపాన్-భారత ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందంప్రకారం ఈ ఎగుమతి జరుగుతోంది. వాగన్‌లనుండి తట్టలలో ముడిఇనుము రేవుకు చేరవేస్తున్న దృశ్యం.

ప్రేమ, సౌజన్యభావాల పెంపొందించాలి

ఖాదీ సేవక్ సమాజ్ కార్యదర్శి ఉద్బోధ

ఏలూరు, ఏప్రిల్ 30 : ఎన్ని పరిశ్రమలు నిర్మించినా, ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరిపినా, మానవత్వానికి పునాదియైన ప్రేమ, సౌజన్య భావాలను మనం పెంపొందింపలేనివాడు ఈ అభివృద్ధి కార్యక్రమాల్ని ఎంతకూ కొరగానివి ఇటీవల లభికులపూడి స్థానిక లోక కార్య క్షేత్రమువారు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఖాదీ భారత సేవక సమాజ కార్యదర్శి శ్రీ చక్రధర్ అన్నారు. సమావేశానికి ఎ.గోదావరి జిల్లా భారత సేవకసమాజ అధ్యక్షులు శ్రీ ఇవటూరి సర్వేశ్వరుడు అధ్యక్షత వహించారు. శ్రీ చక్రధర్ మాట్లాడుతూ ఇలా అన్నారు: "భారత సేవక్ సమాజ్ లో పనిచేసే కార్యకర్తలంతా నిష్కపటంతో ఉత్సాహంతో పని చేయాలి. సమాజంలో పితృభాత్రుత్వ భావమును పెంపొందించాలి. అధికార, అధికారేతరవర్గాల మధ్య సామరస్య సహకారాలు పెంపొందిస్తూ, ప్రజాస్వామిక విధానం పటిష్టపడేటట్లు చేయాలి. ప్రస్తుతం ప్రణాళికలవల్ల కలిగే ప్రయోజనం సంఘంలో లేదనటానికి అందరంటలేనే ధైర్యము ఉన్నది. అట్టిదానికి తావులేకుండా ఉండేట్లు చూడాలి.

శ్రీ మాగంటి బాపిరెడ్డిగారు శ్రీ అగర్వాల్ స్వాగతం చెప్పారు. గుండేరు ఆనకట్ట పథకం అమలుజరపింది తడికలపూడి రైతులకు నీటిపారుదల సౌకర్యం కల్గించలని సూచించారు.

కామవరపుకోట పంచాయితీసమితి అధ్యక్షులు రాఘవరాజు సుబ్బరాజు లోకకార్యక్షేత్ర పథకం మెట్ట ప్రాంతాలలోనే అమలు జరిగేట్లు చూడాలని కోరారు.

క్షేత్ర కార్యదర్శి శ్రీ కె. రామమోహనరావు వందనసమర్పణ చేశారు.

తరువాత శ్రీ అగర్వాల్, ఆంధ్రప్రదేశ్ సంఘాల కార్యదర్శి శ్రీ ఎల్.సుబ్బారావు జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ డి.రామదాసు, శ్రీ రాజేశ్వరరావు, శ్రీ ఎస్.గోపాలకృష్ణ మూర్తి మొదలగువారితో కలసి, ఈ ప్రాంతంలో జరుపబడుచున్న కార్యక్రమాలు పరిశీలించారు.

తరువాతతరంగాపురం, బుంజూరు, దెందులూరు బారు గ్రామాలలో బహిరంగసభలో ఉపన్యసించారు. శ్రీ మాగంటి బాపిరెడు అధ్యక్షత వహించారు. బి.డి.వో. పి.వి.సుబ్బారావు స్వాగత సభలో ఉపన్యసించారు. సి.బుంజూరు ఆంధ్ర భారతీ సేవక్‌సమాజ కార్యదర్శి శ్రీమతి ఎస్.బి.పోలారం శ్రీ అగర్వాల్ ఉపన్యాసాన్ని తర్జుమాచేశారు. శ్రీ మోటపర్తి విజయలక్ష్మి ఉపన్యసించారు. (స్వ.వి.)

హైదరాబాద్‌లో పి.ఐ.బి. అడ్రస్ మార్పు

హైదరాబాద్, ఏప్రిల్ 30 : హైదరాబాద్‌లోని ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో కార్యాలయం పబ్లిసిటీ విభాగం దగ్గరలోని కొత్త భవనంలోకి మారుతుంది. మే 1వ తేదీ నుండి ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో, భారత ప్రభుత్వము 'ఎలక్ట్రిక్ నెం 6—1—2/1 హుస్సేన్‌సాగర్ బండ్, హైదరాబాద్—22" కొత్త చిరునామాగా ఉంటుంది.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, మే 1. పరిశ్రమలమంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరయ్య మే 4 వ తేదీలో ఆత్మకూరు నెల్లూరు జిల్లాలో పర్యటించి 5 వ తేదీకి తిరిగివస్తారు.

ఎక్సయిజు, మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు మే 5 వ తేదీన విమానంలో కిర్లంపూడి వెళతారు. మే 6 వ తేదీన పెద్దాపురం తిరుగుతూ ఇక్కడ మంత్రుల సమావేశంలో పాల్గొని మే 8 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

నాటక కళాభివృద్ధికి ఉత్తమమైన మార్గాలు

అనంతపురం సభలో ఏకగ్రీవోక్తి: పెక్కుమంది కళాకారులకు సన్మానం

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, ఏప్రిల్ 30: 23 వ ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఏర్పాటు సభల సందర్భంలో నాట్య కళను గురించి జరిగిన గోష్ఠిలో పాల్గొంటూ శ్రీ జి.వి. సరస్వతీరాజుగారు నాటకం అనేది ఒక వస్తువుగా అనుకరిస్తే తప్ప సజీవంగా అభివృద్ధి చెందబోవే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్యాగరాజ నాటకసమాజాలు ఉత్తమ బూరుపటులు పాడినా నాటకాలలో ఆ నాటకాలకు "పైపై" రాయడం లేదన్నారు. పరిషత్తు ప్రోత్సాహంతో కొందరు పట్టణములు, రచయితలు సినిమారంగంలో ప్రవేశించగలరని చెప్పారు. నాటక అకాడమీ నాటక ఉత్తమ నాటకాలు వ్రాయించడానికి ప్రయత్నిస్తున్నారు గాని అవి ఏ విధిగా తులకు అనుగుణంగా వ్రాయాలో లేకపోయినందు వేదనారు.

జిల్లా సహకార బ్యాంకు హాల్లోలో జరిగిన నాట్య గోష్ఠికి శ్రీ కాజ వెంకటామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ గిడుగు సీతాపతిగారు ప్రసంగిస్తూ సినిమాలవల్ల నాటకరంగంలో కలిగిన హానికరమైనదు ఉన్నప్పటికీ నాటకాలలో ఉన్న స్వాతంత్ర్యం సినిమాలలో ఉండదన్నారు. శ్రీ లంకరాజు శంకర రావు మాట్లాడుతూ నటులు తాను ధరించిన పాత్ర స్వభావమెరిగి వేషధారణ చేయాలని, నటుని వాచికాదినయము: ఉత్తమ స్థాయిలో రావాలంటే అతనికి మంచి భాష పుస్తకమైన ఉచ్చారణ, స్వరభేదాలకై ఉండాలని, ఈ నైపుణ్యాలలో పాటు పాత్రల మనస్తత్వాన్ని కూడా గుర్తించడం అవసరమని అన్నారు. శ్రీ పద్మనూరి సీతారామరావుగారు నాటకం రక్తి కట్టాలంటే పాత్రలు తక్కువగా ఉండి, సంగీతానికి తగినంత అవకాశం ఉండడం అవసరమన్నారు. జయులు నాటక మందిరం కంటే నాటకాలకత్తమం అన్నారు.

అకాడమి అధ్యక్షుడు శ్రీ నవీన సూర్యనారాయణ రావు గోష్ఠిని సమాప్తిలోకి తెస్తూ వివిధ కారణాలు వల్ల నాటక స్థితి అభివృద్ధిచెందుటలో జరుగుతూ సాధ్యమనీ, రచయితలు తమ పరిధిలోనే నవ రూపకాలు వల్లను చక్కని రచన చేయగలరు. కాబట్టి అట్టి వారిని పాత పాత్రలు వదిలిపెట్టి వారు బూరుపటులు నడ్డలని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి పెద్ద పట్టణంలోను నాటకశాల అవసరమని, అందుకోసం ప్రభుత్వ సహకారం తీసుకోవలసి రావడం కాకుండా చూడాలని కోరారు. కొందరు స్త్రీ పాత్రలు లేని నాటకాలు వ్రాయాలని, నటులలో కొందరికి స్త్రీలయిందుల సభ్యప్రవర్తన కొరవడడమే అందుకు కారణమనీ కావున నటులలో ఈ విషయంలో హృదయ పరిపక్వతం రావడం అవసరమని కూడా చెప్పారు. ఒక సత్రశాలను స్థాపించి నాటక పాటశాలలు పీఠభవన ఇట్టి దానకాశాలు కల్పిస్తారని, కళాకారులు వానిని ఉపయోగించుకొని పదునుపడుతున్నారు నటులు మాటిమిలో బాగ పడకుండా ఉండడానికి 40 రు. భృతిని ఇస్తున్నారు. నాటక సాహిత్యంలోని అపురూప గ్రంథాల సేకరించి అముద్రితములగు వాటిని ముద్రించే ప్రయత్నం కూడా జరుగుతున్నదన్నారు. ఆర్థికమైన పరిమితులంకు లోబడి అకాడమి వారు శక్తి కొలది చేస్తున్న కృషిని అందరూ ప్రోత్సహించాలని కోరారు.

26 వ తేదీ సాయంకాలం నాటకపోటీలను శ్రీ గిడుగు సీతాపతిగారు ప్రారంభించారు. నటులకు వేషభూషణ అభ్యాసం అవసరమని చెప్పారు. చెవాలి వాద్యకులు శ్రీ పుష్పగిరి శంకర్ రావుగారు చెవాలి ప్రశస్తిని తెలిసి చెప్పారు. ప్రారంభోత్సవ సభలో సంగీతానికి గల స్థానం ఎలాంటిది అనే విషయాన్ని గురించి వివరించారు. దానిమీద తెలుగులోనిదనుయోగించుకుంటే నాటకాలకి సాంప్రదాయకులగుతుందన్నారు. శ్రీ జమ్మలమడుక మాధవరావు గారు "నాట్యవేదం" రెండవ భాగాన్ని శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మగారు ఆవిష్కరించారు. శ్రీ కల్యాణమ్మా రావుగారు, వారికి మాట పదవోర్కులూ సరించారు.

సాయంకాలం సినీ నటీమణులు కుమారి జమున, శ్రీమతి అంజలీదేవి, సంగీత డైరెక్టర్ శ్రీ ఆదినారాయణరావు గార్లకు అరిలాగా పరిషత్తులో సన్మానం జరిగింది. ప్రజలు విశేషంగా ఈ సన్మాన సభలో పాల్గొన్నారు. రాత్రి నాటికలు, హరిదాసు నాట్య ప్రదర్శనాలు జరిగాయి.



ఒంగోలుతాలూకా కొనపేరుగ్రామంలో పురపాలక శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య, శ్రీ చక్రధర జనార్దనస్వామివారల మంటపమునకు ప్రారంభోత్సవము జరిపారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కార్మికుల యూనియన్

ప్రభుత్వం గుర్తింపు సిఫార్సుల అమలుకు విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

విజయవాడ, మే 1 : విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మికుల యూనియనుకు ఏప్రిల్ 24వ తేదినుండి రాష్ట్ర ప్రభుత్వము గుర్తించినది.

ఏప్రిల్ 10వతేదీనవిద్యుచ్ఛక్తి శాఖానికారుల యూనియన్ ప్రతినిధుల సమిష్టి సమావేశమునకు(లఘోదించిన)సిఫార్సులనుసి.డబ్ల్యు.డి.మంత్రి ప్రకటించిన నిర్ణీత కాలంలో అమలుజరుపవలసినిగా విద్యుచ్ఛక్తి కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదని యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్.నరసింహన్ పేర్కొన్న ఇంకా పలు కుంటుకు చెప్పారు.

అయన ఇంకా యిలా అన్నారు : "యూనియన్‌తో సంప్రదించకుండా రాష్ట్రప్రభుత్వము గాని, విద్యుచ్ఛక్తి బోర్డుగాని ఏకాంతి ఏక పక్ష నిర్ణయాలూ తీసుకోవని ఆశిస్తున్నాము. విద్యుచ్ఛక్తి శాఖాధికారుల, యూనియన్ ప్రతినిధుల సమిష్టి సమావేశంలో చేసుకున్న స్నేహపూర్వక ఒప్పందం ప్రకారం ఇచ్చిన హామీలు అమలుజరిపి, ఇరువైపుల సంతృప్తికరమైన పరిష్కారం కనుగొనవలసిందిగా రాష్ట్రప్రభుత్వము, విద్యుత్ కార్మికులు ఆశిస్తున్నారు. ఇరువైపుల సౌహార్దత, పరస్పర అవగాహన, మార్గ దర్శకత్వాన్ని సెలవిల్లుతారనని ఆశిస్తున్నాము. తిరిగి సమిలో సేకరించిన యూనియన్ విజ్ఞప్తిని కార్మికులు క్రమశిక్షణతో అమలు జరిపారు."

రాజధానిలో 11 మంది సోషలిస్టుల అరెస్టు

ఉరిదేగింపుదార్లు హద్దుమీరి రాజభవన్‌లో ప్రవేశించ యత్నించిన ఫలితం

హైదరాబాద్, మే 2 : సైఫాబాద్ పోలీసులు నిన్న సాయంత్రం లోహియా సోషలిస్టు పార్టీకి చెందిన అధికారి కొడుకు శ్రీ బి.దేవిలాల్ పటేల్, శ్రీ సాంబమూర్తి, శ్రీ మైసయ్యలను మరో 8 మందిని అరెస్టుచేశారు.

వ

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ ప్రాయం కావాలి

గవర్నర్ శ్రీ నగేశ్ వీడ్కోలు సందేశం

హైదరాబాద్, మే 2:

"మన యునకుల్లోని గుణాల్లోకల్లా క్రమశిక్షణ అతిప్రధానమైన గుణమని నా అభిప్రాయం. జీవితములో ఎదురయ్యే కష్టాలను సహనముతో, సంతోషముతో ఎదుర్కొనుటకు వీలుగా మన విద్యాసంస్థలు యునకుల్లో విద్యతోపాటు క్రమశిక్షణనుకూడా అలవర్చగలవని ఆశిస్తున్నాను" అని గవర్నరు తమ వీడ్కోలు సందేశములో చెప్పారు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రము నుండి ప్రసారమైన సందేశములో ఆయన ఇలా అన్నారు. 'గొప్ప రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి తిరువుచ్చుకునేముందు రాష్ట్రప్రజలందరికి ఇందుమూలముగ నా శుభాకాంక్షలను తెలుపుకుంటున్నాను. 1962 సెప్టెంబరులో నేను ఇక్కడికి ఎంతో ఆనందోత్సాహములో వచ్చాను. ఈ మహానగరములో నాకు ఆనందదాయకమైన అనుబంధాలు అనేకము వున్నాయి. వానిని మరచిపోవడము అసాధ్యమైన పని. మిత్రులను ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారములో విరుగు చేస్తున్న కృషితో మమే

ప్రభుత్వశాఖల ఖాదీ వినియోగ విధానం

ఉన్నతాధికార సంఘం ఏర్పాటును కోరనున్నట్టు శ్రీ ధేబర్ వెల్లడి

వార్ధాగంజ్, మే 2: ప్రభుత్వశాఖల ఖాదీ వినియోగానికి సంబంధించిన పార్లమెంటరీ విధానాన్నిగూర్చి, ప్రభుత్వ ఉత్తర్వులపై సంఘంచేసే ఖాదీసరఫరా, గ్రామపరిశ్రమ వస్తువుల సరఫరాకు సంబంధించిన ఇతర విషయాలనుగూర్చి పరిశీలించటానికి ఒక ఉన్నతాధికారసంఘాన్ని నియమించవలసిందిగా ఖాదీ, గ్రామపరిశ్రమలసంఘం త్వరలో కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖను కోరనున్నదనిసంఘాధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ నిన్న ఇక్కడ వెల్లడిచేశారు.

ఈ ఉన్నతాధికారసంఘంలో రైల్వే, తంతి-తపాలా, రక్షణశాఖల ప్రతినిధులు, సంఘాలు, అమ్మకాల డైరక్టరేట్ జనరల్, ఖాదీ-గ్రామపరిశ్రమలసంఘం ప్రతినిధులు ఉంటారని ఆయన తెల్పారు.

ఖాదీ, గ్రామపరిశ్రమలమండలి రెండు రోజుల సమావేశం నిన్నటితో ముగిసింది. ఈ విషయాలను శ్రీ ధేబర్ మండలికి వివరించారు.

ఈ సంఘానికి కార్యాచరణవిధి నొకదానిని అవలంబించాలని, ఖరారుచేస్తే సంఘం రాష్ట్ర ఖాదీ, గ్రామపరిశ్రమలమండలులు, సంస్థలతను పనులు సాగించటానికి వీలుగా వాటికి నిధులను యివ్వగలదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రతిపాదన రచించబడిందని, దానిని ప్రభుత్వానికి పంపించామని ఆయన తెల్పారు.

ఎయిడెడ్ స్కూలుటీచర్ల కనీసపింఛను రు 20

కేరళప్రభుత్వ నిర్ణయం: ఏప్రిల్ 1 నుండి అమలు

త్రివేండ్రం, మే 2: ఎయిడెడ్ పాఠశాలోపాధ్యాయులకు యిచ్చే కనీస పింఛను 1964 ఏప్రిల్ 1 వ తేదీనుండి నెలకు రు 20 లు ఉండాలని కేరళప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగా నేడు ప్రభుత్వం ఉత్తర్వును జారీ చేసింది.

దీనివల్ల పింఛనుదార్లలో అందరికన్నా తక్కువ పింఛను తెచ్చుకునే వర్గవారికి నెలకు రు 7.50 ఎక్కువ వస్తుంది.

ఈ చర్యవల్ల రాష్ట్రప్రభుత్వం ఏటా మరో రు 6.7 లక్షలను అదనంగా ఖర్చుచేయవలసి ఉంటుందని అంచనా.

రాష్ట్రాల మంచినీటి సప్లయి పథకాలు

ప్రాధాన్యంబట్టి అమలు

సుశీలానయ్యరు వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: వివిధ రాష్ట్రాలలో మంచి నీటి సప్లయికి పథకాలను ప్రభుత్వం తయారు చేసిందని ఆరోగ్య మంత్రిణి శ్రీమతి సుశీలానయ్యరు నేడు లోక్ సభలో చెప్పారు. కొరత ప్రాంతాలలో వరుస క్రమ ప్రాధాన్యస్థానమునరించి ఇవి అమలు జరుపబడగలవని అన్నారు.

గ్రామీణ నీటి సప్లయి గురించి శ్రీ హెచ్. పి. మహర్ ప్రారంభించిన చర్చకు సమాధానమిస్తూ రాష్ట్రాలు తమ పథకాలను పంపినట్లు వెల్లడించారు. ప్రణాళికా సంఘం ఈ సప్లయి కార్య క్రమాలు సాగించే ఆయా సంస్థలకు నిధులను కేటాయించాలని నిశ్చయించిందని చెప్పారు. పైపునీరు విషయంలో ఆమోదించ దగిన పథకం తమవద్ద లేదని కనుక కేంద్రాన్ని ఎవరూ నిందించవలసిన పని లేదని అన్నారు.

ప్రారంభోత్సవాలలో పెద్దఎత్తు దుబారా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: కేంద్రపరిశీలనాపరిపాలనమంత్రిత్వశాఖలో ప్రారంభోత్సవాలకుగాని, ఇతర ఉత్సవసందర్భాలలో గాని ఏ సందర్భంలోను రు 500 కు మించి ఖర్చు కారాదని, వారు ఈ నిర్ణయాన్ని పాటించేట్లు గట్టి తనికీ జరుగుతూ ఉండాలని బ్లిక్ అకౌంట్సు సంఘం నిశదం చేసింది.

ఆహ్వాన పత్రికలకు, సందర్శకుల, ఫలహారాలకు, జండాలకు, ఫోటో గ్రాఫులకు, — మొత్తం ఈ అన్నింటికి కలిసి ఏ ఒక్క ఉత్సవానికి రు 500ల కంటే ఎక్కువ ఖర్చు చేయరాదదని ఆర్థిక శాఖ ఆదేశాలు ఇచ్చి ఉంది.

అయితే 1960—61లో పరిపాలనా విభాగం సంప్రత్యేక శాఖలు ఇటువంటి ఉత్సవాలకు 5 లక్షల 30 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆర్థిక శాఖ వారు సబ్లిక్ అకౌంట్సు సంఘం వారికి తెలియజేశారు. దీనిని బట్టి ఆయా సంప్రత్యేక శాఖలు ఖర్చులో పొదుపు పట్ల తగు శ్రద్ధ చూపించడంలేదనిమాత్రం వ్యక్తం అవుతూ ఈ సంఘంవారు తమ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు.

మే 4 న టర్కీ మంత్రి రాక

హైదరాబాద్, ఏప్రిల్ 29: టర్కీ ప్రభుత్వంలో గ్రామీణప్రాంతాలు, సమాజాభివృద్ధి శాఖలమంత్రి శ్రీ రెషిత్ ఉర్కోగ్లు మే 4 వ తేదీన హైదరాబాద్ వస్తారు. ఆయన గ్రామసేవికల శిక్షణ కేంద్రమును, లాలేంద్రనగర్ డ్యాంను చూస్తారు. మర్నాడు నాగార్జునసాగర్‌ను సందర్శిస్తారు.

జాతీయ ఆరోగ్య పథకం అగత్యం

డా॥ సయ్యర్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: దేశంలో జాతీయ ఆరోగ్య పథకం అవసరమని, ఆ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వంవని చేస్తున్నదని కేంద్ర ఆరోగ్య మంత్రి డా. సుశీలానయ్యార్ నేడు లోక్ సభలో తెలియజేశారు. 1956 ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టం సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ డా. సయ్యార్ దేశంలో అందరికీ ఆరోగ్య బీమాపథకాన్ని అనువర్తింప జేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఈ వ్యవహారంలో కొద్ది ఎత్తులో ప్రయోగాలు మొదలుపెట్టి, చివరికి జాతీయ ఆరోగ్య పథకం అంటూ అమలు జరిగే విధంగా చూడటం ప్రభుత్వం లక్ష్యమని వివరించారు.

ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఇందువల్ల ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో గూడా చెల్లుబాటు అవుతుంది. అంతే గాక ఈ కౌన్సిల్ సమర్థంగా పని చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా ఈ బిల్లు మూలంగా అమలు చట్టంలో చేర్చబడుతున్నాయి.

దీనిమీద జరిగిన చర్చలో శ్రీ ఎన్.జి. రంగా ప్రైవేటువైద్య కళాశాలలకు సహాయం చేయవలసిన అగత్యాన్ని గురించి మాట్లాడారు. ఆ కళాశాలలను సమర్థించారు.

ప్రైవేటు వైద్య కళాశాలలు బాగానే పని చేస్తున్నాయి గాని, దేశంలో కొన్ని "చదువు దుకాణాల వంటివి గూడా ఉన్నాయని, వాటిని త్రుంచి వేయవలసిన అవసరం ఉన్నదని డా. సయ్యార్ అన్నారు. ఈ వ్యవహారం అంతా ఒక ఉన్నతాధికార సంఘం పరిశీలనలో ఉంది. వారి నివేదిక కోసం నిరీక్షిస్తున్నాము అన్నారు.

ప్రాంతము, మతము, కులము ప్రాతిపదికపై వైద్య కళాశాలల్లో "సీట్ల" కేటాయింపు పద్ధతిని విమర్శించారు.

253 కాందిశీక కుటుంబాలు

నాగార్జున సాగర్ శిబిరానికి రాక

నాగార్జునసాగర్, మే 1: తూర్పు పాకిస్తాన్ నుండి భారత్‌కు వచ్చిన కాందిశీకులలో 253 కుటుంబాలవారు ఏప్రిల్ 28వ తేదీన నాగార్జునసాగర్‌కు వచ్చారు.

ఈ 253 కుటుంబాలవారు మొత్తం 1113 మంది. చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ.సి.రంగనాథస్వామి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ టి.భావనారాయణగార్లు ఈ కాందిశీకులను కలుసుకుని, ఒక్కొక్క ఇల్లు చొప్పున కేటాయించారు. వైద్యసౌకర్యాలు, ఆహారపదార్థాల సప్లై, తదితర వసతులు కల్పించారు. కాందిశీకులున్న 'శిబిరం'లో ఉచితంగా మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఇళ్లకు, బజార్లలో ఉచితంగా విద్యుద్దీపాలు వేయడమైనది.

మరో 275 కాందిశీక కుటుంబాలవారు ఈ నెల 6వ తేదీన ఇక్కడికి వస్తారని తెలుస్తోంది.

అలవాటులో పొరపాటు

పారిస్, మే 2: ఇంగ్లాండు వెడుతున్న ఒక విమానంలో పంటవాడు మామూలుగా ఫ్రిజిడైరీలోవున్న 'తిను బండారా'లో వంటచేసి ప్రయాణీకులకు పెట్టేశాడు.

తీరా ఆ విమానం లండన్‌చేరాక ఒక పొరపాటుజరిగినట్లు వెల్లడయింది. ఏమిటంటే అలాస్కానుంచి లండన్, మాన్‌చెస్టర్, హాంబర్గు సంపబడుతున్న 6 పెద్ద పెద్ద పీపాలకూడా ఆ ఫ్రిజిడైరీలో పుంచబడినాయట. వాటిని ఆ మూడుపట్నాలలోని జలచర ప్రదర్శన మందిరాలలో పుంచేందుకు పంపుతున్నారట.

అది తెలియక ఆపంటవాడు వాటిని కూడా ప్రయాణీకులకు పెట్టేశాడు. వంటవానికి వాటి విషయం తెల్పక పోవటం పెద్ద పొరపాటు అయిందని పారిస్ విమాన శాఖాధికారులు అన్నారు.

గుత్తాధికార ధోరణుల పరిశీలనా కృషి

మరోకొత్త సంఘంతో పనిలేదని తారకేశ్వరి

న్యూఢిల్లీ, మే 1 ఆర్థికశక్తి కేంద్రీకరణ విషయంలో జాతీయ ధోరణులను పరిశీలించి, ఆ ధోరణులను అరికట్టే చర్యలనుగూర్చి ఆలోచించటానికి, మహలనోబిస్‌సంఘం విడిచిపెట్టిన చోటనుండి పరిశీలన కొనసాగించటానికి ఇటీవల ఏర్పాటైన గుత్తాధికార వ్యవహారాల సంఘానికి ఒక అవకాశాన్నియివ్వాలని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నేడు లోక్‌సభలో అన్నారు.

తక్కువవారబడి, ఎక్కువవారబడివర్గాల ఆదాయాల్లో ఉన్న అసమానతలను తగ్గించే విషయంలో సాధించిన అభివృద్ధిని పరిశీలించటానికి పార్లమెంటు సభ్యులు, ఆర్థిక నిపుణులతో ఒక కొత్త సంఘాన్ని నియమించవలసిన అవసరంలేదని ఆమె తెల్పారు.

ఒక పరిశీలనసంఘాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ శ్రీ బి.పి. యాదవ (కాం) ప్రతిపాదించిన తీర్మానంపై సభ చర్చ జరుపుతూ ఉండగా జోక్యం కల్గించుకుని ఆమె మాట్లాడారు. తర్వాత సభ్యుడు తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

దారిద్ర్య సమస్య ప్రభుత్వానికి తీవ్రమైన ఆందోళన కల్గిస్తున్నదని, ప్రస్తుత పరిస్థితులకు అనువైన విధానంలో దారిద్ర్య నిర్మూలన కృషిని సాగించటానికి ప్రభుత్వాన్ని స్వేచ్ఛగా వదిలిపెట్టాలని శ్రీమతి సిన్హా కోరారు.

ఈ తీర్మానంలోని ఉద్దేశంతో తాము ఏకీభవిస్తున్నామని, అయితే దీనిని ఒక మంత్రి దండంతో సాధించలేమని, కమ్యూనిజాన్ని అనుసరించే రష్యాలో కూడా ఆదాయాల్లో వివరీతమైన తేడాలు ఉన్నాయని ఆమె తెల్పారు.

చైనాతో రష్యా తగాదా తాత్కాలికం

మికోయాన్ అభిప్రాయం

టోక్యో, మే 1: చైనాతో తమకు ఉన్న తగాదా తాత్కాలికమే గాని, అది పరిష్కార సాధ్యమేనని రష్యా భావిస్తున్నట్లు సోవియట్ ప్రథమ ఉప ప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ జపాను వార్తా సంస్థ క్యోడోతో గోష్ఠిలో జరుపుతూ అన్నారు.

ఈ తగాదాను తమ స్వార్థం కోసం ఉపయోగించుకో దలచుకుంటున్న వారు దెబ్బతిన గలరని కూడా ఆయన ఈ సందర్భంలో హెచ్చరించారు.

ఏప్రిల్ 23-వ ఎడింబరో ప్రభువు షేక్స్‌పియర్ చతుశ్శతజయంతిసమయంలో షేక్స్‌పియర్ జన్మస్థలం స్ట్రాట్‌ఫర్డ్ ఆప్ ఎవాన్‌ను సందర్శించినప్పుడు "షేక్స్‌పియర్ జన్మస్థలంనిధి" అధ్యక్షుడు సర్ ఫోర్డ్‌హాం, నిధి ధర్మకర్తలతరఫున ఎడింబరో ప్రభువు ఫిలిప్‌కు 1664 సంవత్సరపు షేక్స్‌పియర్ అధికారపత్రకాలతో ఒక మందపాటి బహూకరించారు.

వస్తువుల నాణ్యతను నిలబెట్టడానికి కృషిచేయాలి

వర్తకులకు సరఫరాల ఉపమంత్రి సలహా

హైదరాబాద్, మే 2: సరుకులు బాగా లేవని ఎక్కువగా తిరుగగొట్టకుండా వుండేందుకు సరఫరాలో ఆలస్యాన్ని నివారించేందుకుగాను వస్తువుల నాణ్యతను నిలబెట్టుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర సరఫరాల ఉపమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు నేడు వాణిజ్య పారిశ్రామిక వర్గాలకు విజ్ఞప్తి చేశారు.

దక్షిణమండలం ప్రాంతీయ కొనుగోలు సలహామండలి 11వ సమావేశములో మాట్లాడుతూ 1962 63 నుండి సరఫరాల డైరెక్టరు జనరలు చేసే కొనుగోళ్ల విలువ వివరీతముగా పెరిగినట్లు కేంద్ర ఉపమంత్రి తెలియజేశారు.

శ్రీ జగన్నాథరావు ఇలా చెప్పారు: "కొనుగోళ్లు క్రితము సంవత్సరము రు. 259.13 కోట్లు వుండగా 1962-63 లో రు. 405,15 కోట్లు అయినాయి. 1963-64 లో ఇంకా పెరిగాయి. ఇంతవరకు అందిన సమాచారమునుబట్టి కొనుగోళ్లు రు. 500 కోట్లువరకు తేలాయి. 1963 ఏప్రిల్ నుండి 1964 వరకు కొనుగోళ్ల విలువ రు. 484 కోట్లు. ఇందు దేశీయవస్తువుల విలువ రు. 400 కోట్లు వుంటుంది. దక్షిణాది నుండి కొనేవస్తువుల విలువకూడా పెరుగుతూ వుంది. ప్రభుత్వ కొనుగోలు విషయంలో రాష్ట్రాల పరిశ్రమల డైరెక్టర్లు ఎక్కువ శ్రద్ధవహించగలరని ఆశిస్తున్నాను.

బట్వాడా లేదీలను పొడిగించుటలో కంట్రాక్టులలో సవరణలు జారీచేయుటలో ఆలస్యము జరుగుతున్న విషయం తెలియనుంది.

ప్రాంతీయ కొనుగోలు సలహామండలి ఈసారి సమావేశము మద్రాసులో జరుగుతుందని కేంద్ర ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు చెప్పారు. మద్రాస్, మైసూర్, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి రాష్ట్ర ప్రతినిధులతో కూడిన ఈ సలహా మండలి ఆరువారాలకొకసారి సమావేశమవుతుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధికి అవసరమితావకాశాలున్నవని పత్రికా ప్రతినిధులతో శ్రీ జగన్నాథరావు అన్నారు. 1963 ఏప్రిల్ నుండి 1964 వరకు ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాస్, మైసూరు మొదలైన రాష్ట్రాలనుండి కొనుగోళ్ల విలువ రు 40.17 కోట్లువుందని తెలియజేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ వాటా రు 6 కోట్లు అనీ రానున్న సంవత్సరాలలో ఇంకా కాగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎక్కువగా ఇనుపరింగ్ వస్తువులు సరఫరా అవుతున్నాయని చెప్పారు.

మండలి సమాఖ్య విందు

కేంద్ర ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమలమండలుల సమాఖ్యవారు సత్రైమైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు చొరవగా ముందుకు రావాలని అన్నారు. పుత్తడి అధికముగావాటి అందుకు కావలసిన సౌకర్యాలను అధికారులు కల్పించగలరని చెప్పారు.

(ప్రారంభములో సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. రకూదాస్ మంత్రి, కొనుగోలు సలహా మండలి సభ్యులకు స్వాగతమిచ్చారు.

ఒకే 'కాన్పు' లో ముగ్గురు పిల్లలు!

కాకినాడ, మే 1: ఇక్కడ జనరల్ హాస్పిటల్‌లో ఒకామె ముగ్గురు ఆడ పిల్లలను ప్రసవించినది.

ముగ్గురు పిల్లలు ఒకే 'మావి' లో వున్నారనీ, అయితే ముగ్గురికీ ప్రత్యేకంగా 'బొడ్డు నరాలు' వున్నాయనీ, ముగ్గురు పిల్లలు యిలా జన్మించడం చాలా అరుదనీ ఆస్పత్రి శాలుకు డాక్టరు నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

ముగ్గురు పిల్లలు క్రమంగా 3.8, 3.6, 2 4 పౌనుల బరువు వున్నారు.

జాంజిబార్ నుంచి భారతీయుల రాక

బొంబాయి, మే 2: జాంజిబార్ నుంచి 2 వందలమంది భారతీయులు భారత్‌కు తిరిగి వచ్చారు. వారు నేడు ఇచ్చట దిగారు.

శ్రీలంకలో మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి అవకాశం

ప్రభుత్వంతో సహకారానికై అభ్యుదయపక్షాలకు ఆహ్వానం

కొలంబో, మే 2: సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నిన్న నిక్కడ తనపార్టీ శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ ఏర్పాటు చేసిన 'మే డే' విన్యాసంలో మాట్లాడుతూ తన ప్రభుత్వంతో సహకరించవలసిందని అభ్యుదయశక్తులను ఆహ్వానించినట్లు ధ్రువపరిచారు. పెట్టుబడిదారులు, అభివృద్ధి నిరోధకులు తెచ్చిపెట్టిన ప్రమాదాన్ని తట్టుకోడానికి ఇదే ఏకైక మార్గమని కూడా ఆమె నొక్కి వక్కాణించారు.

మిశ్రమ ప్రభుత్వం నిర్మాణం విషయమై శ్రీలంక ఫ్రీడమ్‌పార్టీకి, యునైటెడ్ లెఫ్ట్ ఫ్రంట్‌కు మధ్య సంప్రతింపులు జరుగుతున్నట్లుకొంది వారాలుగా వదంతులు వ్యాపించినవి.

శ్రామికవర్గ నాయకులను తన ప్రభుత్వంలో సహకరించవలసిందని శ్రీమతి సిరిమావో కోరారు.

పూర్వపు విభేదాలు మనసులో పుంచుకొని ద్వేషాలు పెంచవలదని, సామ్యవాద విజయాలు ధ్యేయంగా పెట్టుకొని ఐక్యకృషి జరపాలని కూడా ఆమె వారిని కోరారు.

ఈనెల జరిగిన సమయంలోనే మూడు మైళ్ల దూరంలో గలే ఫేస్ గ్రౌండ్స్‌లో యునైటెడ్ లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యాన జరిగినసభలో శ్రీ ఫిలిప్ గుణవర్ధనే మాట్లాడుతూ ప్రధాని ఆహ్వానంపై ఆమెతో సంభాషించినదీనీ, ఆమె తన మంత్రివర్గంలోని ఇద్దరు మంత్రులను పంపివేయాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారని నొల్లడించారు. ఆ యిద్దరూ అభివృద్ధి నిరోధకులుగా శ్రీ గుణవర్ధనే వర్ణించారు. ఆమె యిప్పుడు ఈ విధంగా ఎందుకు తన పోకడ తనకు తెలియునా?

కామన్వెల్తు రాజ్యాలకు పంపే టెలిగ్రామ్‌లు

రేట్లు హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: కామన్వెల్త్ రాజ్యాలకు పంపే టెలిగ్రామ్‌ల రేట్లను ప్రభుత్వం రేపటి నుండి పెంచుతున్నది.

ఇప్పుడింక సాధారణ టెలిగ్రాములకు, అవి ప్రభుత్వానివైనా, సంయోజకులవైనా, మాటకు 80 న. పై చొప్పున వసూలు చేస్తారు.

ఉత్తరాల టెలిగ్రామ్‌లకు మాటకు 40 న. పై. చొప్పున తీసుకుంటారు.

అర్జెంటు ప్రెస్ టెలిగ్రామ్‌లకు మాటకు 40 న. పై. చొప్పున ఛార్జీ చేస్తారు.

సాధారణ ప్రెస్ టెలిగ్రామ్‌లకు మాత్రం ఎప్పటిలానే మాటకు 6 న. పై చొప్పున వసూలు చేసుకుంటారు.

ట్యూనిస్‌లో భారత ప్రతినిధివర్గం చర్చలు

ట్యూనిస్, మే 1: కాశ్మీరు సమస్యలో భారతవాదాన్ని వివరించటానికి విదేశీ పర్యటన కొనసాగిస్తున్న భారత ప్రతినిధివర్గం నేడు ట్యూనిస్‌నుండి జయుర్వేరిచిజ్జీ కు వెళ్లారు. ఈ ప్రతినిధివర్గానికి శ్రీ పాటిల్ అనే వారుగా ఉన్నారు.

వారు యిక్కడ మూడురోజులు ఉంటారు. వారు రక్షణమంత్రి, విదేశాంగమంత్రులతో సహా టునీషియన్ నాయకులతో చర్చలు జరిపారు.

66 లో మళ్లీ చైనా దాడిచేసే అవకాశం

ఆర్థికమంత్రి కృష్ణమాచారి అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 2: చైనా మనదేశంపై మళ్ళీదాడికి 1966 లో ప్రయత్నించవచ్చునని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

అప్పటికి ఈదేశ పరిస్థితులు మళ్ళీ దండయాత్రకు అనుకూలంగా ఉంటుపనీ, తమ సప్లయిలరవాణాపరిస్థితికూడా మెరుగుకాగలవనీ చైనా భావిస్తున్నదనీ, తమకు అందిన సమాచారాన్ని బట్టీ, పరిస్థితిపై తమ అవగాహననుబట్టీ ఈ మాట అంటున్నామనీ కూడా ఆయనఅన్నారు.

స్థానిక ప్రెస్‌క్లబ్బువారు శ్రీ కృష్ణమాచారి గౌరవార్థం నిండుచేశారు. ఆ సందర్భంలోనే ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు: 1962 లో చైనా దండయాత్ర దరిమిలా రక్షణకై అధికవ్యయం చేయటంవల్ల మన ఆర్థికవ్యవస్థ పెద్దదెబ్బఏమీ తినలేదు. చైనా దాడిగాని, మరోఆటగానీ మళ్లీ జరిగినా అందువల్ల ఆర్థికవ్యవస్థ దెబ్బతినకుండవుండి ఇతర పరిస్థితులుకూడా తృప్తికరంగావుంటే 4 వ ప్రణాళిక అంతానికి మనదేశం సుస్థితికి చేరుతుంది. రెండవ మూడవ ప్రణాళికలకంటే నాల్గవ ప్రణాళికను చాలా బాగా అమలు జరుపుకోగలము.

నాల్గవప్రణాళిక మూడవదానికంటే చాలా పెద్దదిగావుంటుంది. ఆ ప్రణాళికాకాలంలో జాతీయాదాయాన్ని సరిగా 5 లేక 6 శాతం చొప్పున అధికం చేసుకోవాలి. వెనుకబడిన ప్రాంతాలకూ, వ్యవసాయానికీ, గృహనిర్మాణానికీ మరింత ప్రాధాన్యం ఇవ్వాలి.

ధరల పెరుగుదల సమస్య నన్ను చాలా వేధిస్తున్నది. టోకు వ్యాపారంపై, కంట్రోలు ఒక విధమైన దేషింగు మొదలైన కొంత క్రమప్రవర్తనా నియమనిబంధనలను ప్రజలు అంగీకరించిలేగాని ధరల పెరుగుదలను అరికట్టే వీలులేదు. ఈ విషయంలో నేను ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నానని అనుకోవద్దు. ఇందుకు ఏ పథకాన్నివేసినా దానిని అమలు జరిపేందుకు రాష్ట్రాల సహకారం ఎంతో కావాలి.

అమెరికా వలక్కుముఖులలాక ఫలితంగా కొంత మంచి జరుగుతుందని నా నమ్మకం. వారితో జరిపిన చర్చలనుబట్టి మనదేశంలో పెట్టుబడి పెట్టటానికి వారు ఉన్ముఖులై ఉన్నట్లే తెలిసింది. భారత ప్రభుత్వపు ఆర్థిక లక్ష్యాలు చాల సరసంగా వున్నట్లు వారు అభిప్రాయపడ్డారు.

'పరదేశపెట్టుబడులను అధికంగా ఆకర్షించే ప్రయత్నంవల్ల పరదేశస్థుల వక్రత వనిచేసేవారి కార్యకలాపాలు హెచ్చుతాయని నేనుకోము.

మద్యనిషేధం విషయంలో షేక్‌చంద్ కమిటీ నివేదికను నేనింకా చూడలేదు, చదవలేదు. అయితే గ్రామసీమలో మద్యనిషేధం వల్ల మహోపకారం జరిగింది. పట్నాలలో అది దుష్పరిణామాన్ని చెందింది. ఈ దుష్పరిణామాన్ని తొలగించటం, ఆ మేలును పెంపొందించటం ఎట్లాగన్నదే ఇప్పుడు సమస్య.

గుప్తధనాన్ని బయటికి రప్పించటానికి ఈ ఏడాది ఆర్థికబిల్లులో కొన్ని నిబంధనలు పెట్టాము. అవి మలభగ్రాహ్యమైనట్లయితే ఆదాయ రంగ, మనానీ ప్రభుత్వులనుంచి తీవ్రమైన ప్రతిఘటనవచ్చేది. స్టాక్‌ఎక్స్ఛేంజీలు ఎట్లా పనిచేస్తున్నదీ పరిశీలించేందుకు సంఘాన్ని నియమించే ఉద్దేశంలేదు.

బొకారోకు రష్యా సహాయం

బొకారో ఉక్కు కర్మాగారానికి రష్యా సహాయం చేయటం గురించి టి. టి. కె. ఇట్లా అన్నారు: దస్మస్సు 5-వ ప్రణాళికా కాలంలో ఒక ఉక్కు కర్మాగారాన్ని కట్టి పెడతామని ఆదిలో అన్నారు. ఇప్పుడు నాల్గవ ప్రణాళికలోనే ఆపనిచేయటానికి ముందుకువచ్చారు.

దిగుమతులు జీతాలుపెచ్చుతూ, ధరలు పెరగకుండా చేయటంద్వారా ఆదాయంలో వ్యత్యాసాలను తగ్గించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వ్యత్యాసాలు నిర్మూలనం కేవలం పన్నులవల్ల సాధ్యంకాదు.

మీరు మళ్ళీ మంత్రిఅయిన తర్వాత ప్రధానికి మరింత సన్నిహితులైనారా అని అడుగగా, 'ప్రధానికి మేమంతా సన్నిహితులమే' నని టి. టి. కె. అన్నారు. మంత్రులు ఒకరికొకరు సన్నిహితంగా వున్నట్లేనా అని ప్రశ్నించగా, 'వున్నారనే అనుకొంటాను' అని ఆయన జవాబు ఇచ్చారు.

ఒరిస్సానుండి వెళ్లిపోతున్న కాందిశీకులు

మధ్య ప్రదేశ్‌లో పునరావాసం

భువనేశ్వర్, ఏప్రిల్ 30: ఒరిస్సాలోని 'సువజెడ' శిబిరాన్ని వదిలేసి పశ్చిమ బెంగాల్‌కు వెళ్లిపోతున్న 167 కాందిశీక కుటుంబాల వారిని మధ్యప్రదేశ్‌లోని 'మనా' శిబిరానికి పంపుతున్నట్లు అధికారరీత్యా నేడిక్కడ తెలిసింది.

ఈ కాందిశీక కుటుంబలవారు వ్యవసాయపు పనులు చేసుకుంటూ స్థిరపడిపోవాలని కోరుతున్నారు. నేటి సాయంత్రానికి వీరంతా విజయనగరం చేరారు. రైలులో వీరినందరిని 'మనా' శిబిరానికి పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

విజయనగరంనుండి 'ఆంధ్రపత్రిక' విలేకరి యిలా వ్రాస్తున్నారు: "దాదాపు 600 మంది కాందిశీకులు నిన్న ఇక్కడికి వచ్చారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి.పాపు మంతరావు, రెవిన్యూ జనరల్ ఆఫీసర్ శ్రీ వి. సీతారామ వారాయణగార్లు కాందిశీకులను కలుసుకుని విచారించారు. ఒరిస్సా అధికారులు తమను సక్రమంగా చూడలేదని, అందుచేత తాము కలకత్తాకు పోదలచామనీ కాందిశీకులు చెప్పినట్లు తెలుస్తోంది. కాందిశీకులందరికీ రెవిన్యూ అధికారులు ఆహారాది సౌకర్యాలన్నీ చేశారు.

సంతోషం కావాలా?

అద్భుత మహాస్వకథలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నితరం దల చిన్నకథలున్న గొప్పపుస్తకం వెల రూ. 3-50.

చేతిపనులు: పరిమళాలు, బిలాసవస్తువులు,వివిధ మందులు ఎన్నో రకాలు సులభంగా చేసే మార్గాలు వెల రూ. 3-50.

జీవిత రహస్యాలు: మీహాస్యపత్రసంపాదకులకి వెంటనే తెలుసుకోదగ్గవనేక కామసూత్రాలు రూ. 3-50. బహుమతులుగా ఇవ్వదగ్గవి. త్రింద చిరునామాకు వ్రాస్తే మాకు కావలిసినవి వి.పి.బిల్లులో పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర

వాగన్ల సక్రమ వినియోగం: రైల్వేలకు 280 కోట్లు ఆదా

రైల్వేలమంత్రి వెల్లడి: ప్రయాణికుల సౌకర్యాలకు 4 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, మే 2: ఒక్క వాగన్లను బాగా వాడటం వల్లనే రైల్వేల నిర్వహణలో జరిగిన 12 సంవత్సరాలలోను మూలధనపెట్టుబడిలో దాదాపు 280 కోట్ల రూపాయలు పొదుపై, కలిసివచ్చిందని రైల్వేమంత్రి దాసప్ప నేడు జాతీయరైల్వేలు ప్రయాణికుల సంప్రదింపుసంఘంలో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఈ ఏడాది రైలుప్రయాణికులకు సౌకర్యాలను చేకూర్చేనిమిత్తం రైల్వేశాఖ రు 4 కోట్లను కేటాయించిందని, ఇంతవరకు ఇంత పెద్ద మొత్తం ఎన్నడూ కేటాయింపబడలేదని శ్రీ దాసప్ప చెప్పారు.

ప్రస్తుత ప్రణాళికలోని మిగిలిన వ్యవధిలో బ్రాడ్-గేజిలో మరో 145 స్లీపర్‌కోచ్‌లను నిర్మించటానికి, మీటర్‌గేజిలో మరో 150 నిర్మించటానికి పథకాలు వేయబడినట్లు ఆయన తెల్పారు. ప్రస్తుతం రైల్వేశాఖకు బ్రాడ్‌గేజిలో మూడు అంచెల బెర్తుల కోచీలు 187, రెండుఅంచెల బెర్తులవి 196, మీటర్‌గేజిలో అవి వరుసగా 168, 53 చొప్పున ఉన్నాయని మంత్రి తెల్పారు. ప్రస్తుతం ప్రయోగాత్మక ప్రాతిపదికపై ఢిల్లీ—బొంబాయి, మద్రాసు-పూనా ఎక్స్‌ప్రెస్‌లలో సెకండ్ క్లాసులో ఏర్పాటుగా సౌకర్యాలు ఏర్పాటుచేశారు. వాటిని విస్తరించే విషయం పరిశీలనలో వున్నదని రైల్వేశాఖ ఆలోచి